

# చలి పులి

## మరోవైపు చిరు జల్లులు
## ఆందోళనలో రైతులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21ః పినపాక ఏజెన్సీల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పతనం అవుతున్నాయి. సాధారణం కంటే తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ఏజెన్సీలో చలి పులి పంజా విసురుతోంది. చలి తీవ్రత అనూహ్యంగా

2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 22, నవంబర్ 2022 | 16 పేజీలు


# కన్నుల పండువగా..

## కార్తీకశోభతో కళకళలాడిన శైవక్షేత్రాలు



# నదీ హారతి

5 లో..

2 లో..



వార్త ఎఫెక్ట్

## జీసీసీలో అనకొండలపై క్రమశిక్షణా
# చర్యలు





"మేనేజర్" అవుట్...

"డి.ఎం" అటాచ్డ్

వార్త కథనాల ఆధారంగా సాగిన విచారణ

విచారణలో బయటపడిన అంతులేని అవినీతి బాగోతం

చర్యలు ఓకే ... బుక్కిన నిధుల సంగతేంటి ..?

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన సహాకార సంస్థ (జీసీసీ) డివిజన్ కార్యాలయంలో సుమారు కోటి రూపాయల అవినీతి బాగోతంపై మార్చి 23వ తేదీ 2022న వార్త పత్రికలో ప్రచురితమైన "హే కృష్ణ" కథనాన్ని ఆధారంగా తీసుకుని ఐటిడిఏ పీవో ఆధ్వర్యంలో ఏపీవో డేవిడ్‌రాజ్ విచారణ నివేదిక ఆధారంగా సోమవారం డివిజనల్ మేనేజర్ కుంజా వాణిని క్రమశిక్షణ చర్యల కింద ప్రధాన కార్యాలయం హైద్రాబాద్‌కు అటాచ్డ్ చేస్తూ ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు వెల్లువడినవి. వీటితో పాటు ఈ అవినీతిలో భాగస్వామిని చేస్తూ భద్రాచలం బ్రాంచ్ సీనియర్



2 లో..

## రాష్ట్రంలో 9 సీట్లపై
# కేంద్రీకరణ

పొత్తు లేకపోతే 9 సీట్లలో పోటీ

అందులో ఖమ్మం జిల్లాలోనే 4 సీట్లు

మునుగోడు ఎన్నికల వరకే టీఆర్ఎస్ పొత్తు అనుకున్నాం

ఎన్నికలప్పుడు పొత్తుల విషయం నిర్ణయిస్తాం

పాలేరులో ఎర్రజెండా ఎగరేస్తామని అనేకసార్లు అన్నాం

ఎర్రకోటపైనా ఎర్రజెండా ఎగురేస్తామని అంటున్నాం

ఎవరు పోటీచేయాలనేది పార్టీ నిర్ణయిస్తుంది

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

2వ పేజీలో...

ఖమ్మం, నవంబర్ 21 - ప్రభాతవార్త: టీఆర్ఎస్‌తో పొత్తుపై ఒక క్లారిటీ లేదని, మునుగోడు ఎన్నికల వరకే టీఆర్ఎస్‌తో తమ బంధమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో టీఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులతో కలిసి ప్రయాణం చేయాలని అభిప్రాయపడుతుందన్నారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే పార్టీలను స్వాగతిస్తున్నామన్నారు.



2 లో..

పేటలో వీధినపడుతున్న రియలెస్టేట్ తవ్వేకొద్దీ అక్రమాలు

తక్షణం రహదారిని తెరిపించాలంటూ ఫిర్యాదులు

## ముదురుతున్న..
# వివాదం



మూసిన రోడ్‌ని తెరిపించాలంటూ ఈఓ హరికృష్ణకి విజ్ఞప్తులు

అశ్వారావుపేట -ప్రభాతవార్త

తిరుమలనగర్ ఫేజ్-1 వివాదం చిలికి చిలికి గాలివానగా మారుతున్నది. గ్రామ పంచాయతీకి డిటిసిపి అప్రూవల్ ద్వారా దఖలుపరచబడిన 33 అడుగుల అంతర్గత రహదారికి అడ్డంగా కంచె వేసిన వ్యవహారం ఈఓ హరికృష్ణకి తల నొప్పిగా మారింది. కరవమంటే కప్పకి కోపం విడవమంటే పాముకి కోపం అన్న రీతిలో..ఎటుపోయి ఎటొచ్చినా చివరికి...ప్రభుత్వ యంత్రాంగమే బకరా అవుతున్నది. ఈ మాట అనడానికి బాధగా ఉన్నా.., ఇది పచ్చి నిజం.

అశ్వారావుపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారి లంచగొండి కాదనే మంచి పేరున్నది. కానీ తాజా సంఘర్షణ మాత్రం ఆయన సమర్థతకే సవాల్‌గా మారింది. ఎప్పుడో 2015లోనే ఈ వెంచర్ పూర్తయింది., రహదారులు, గ్రీన్‌బెల్ట్.., ఇదంతా ఆనాడే ఇక్కడి పంచాయతీకి స్వాధీన పరచబడింది. ఇన్నేళ్ళ తరువాత ఇందులోని



8లో...

## అకాల వర్షంతో ఆందోళనలో అన్నదాతలు

- ప్రతీ ఏటా అకాల వర్షాలతో నష్టపోతున్న అన్నదాతలు
- కళ్లముందే పంటలు తడిసిపోతుంటే కన్నీటి పర్యంతమవుతున్న రైతులు

## పనులు ఆమోద యోగ్యంగా జరగాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు



16లో...

## జీసీసీలో అనకొండలపై క్రమశిక్షణా చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మేనేజర్ జీ.శంకర్‌ను, సీనియర్ సేల్స్‌మెన్ వీరాస్వామిని సస్పెండ్ చేస్తూ అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ దమ్మపేట బ్రాంచ్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ బి.సేటరాంను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినవి. భద్రాచలం డివిజనల్ మేనేజర్‌గా (డి.ఎం)గా అదే కార్యాలయంలో పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న వీరభద్రస్వామికి, మణుగూరు బ్రాంచ్‌నందు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.దావీద్‌కు భద్రాచలం బ్రాంచ్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు, భద్రాచలంలలో ఉన్న గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ కార్యాలయాలు అన్నింటికి భద్రాచలం కేంద్రంగా డివిజనల్ కార్యాలయం కలిగి ఉంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన డివిజన్ కార్యాలయానికి అపారమైన అనుభవం ఉన్న, గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉన్న సీనియర్ అధికారిని విజయ్‌కుమార్‌ను డివిజనల్ అధికారిగా నియమించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం విజయ్‌కుమార్ హైదరాబాద్‌లోని గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో ఫైనాన్స్ సెక్షన్‌లో కీలక అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

**-జీసీసీలో అనకొండలపై క్రమశిక్షణా చర్యలు**

భద్రాచలం గిరిజన కార్పొరేషన్ డివిజనల్ కార్యాలయం కేంద్రంగా సుమారు కోటి రూపాయల పైనే అవినీతి జరిగినట్లు ఆరోపిస్తూ అప్పటి డివిజనల్ మేనేజర్ కుంజా వాణి మైనర్ ఫారెస్టు ప్రొక్యూర్‌మెంట్ (ఎంఎఫ్‌పీ) మరియు డిఆర్‌సీ గోడౌన్‌లో ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కృష్ణయ్యను బాధ్యున్ని చేస్తూ అతనిపై దమ్మపేట పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు పెడుతూ సస్పెండ్ చేయడం జరిగింది. అయితే ఈ సంఘటనపై మార్చి 23వ తేదీ 2022న వార్త కథనంలో జరిగిన వాస్తవ మూలాలను తెలియజేస్తూ ప్రచురించడం జరిగింది. అట్టి ప్రచురణల ఆధారంగా ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు విచారణకు ఆదేశించడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా జీసీసీలో పనిచేస్తూ గుట్టుచప్పుడు కాకుండా సంస్థ నిధులను పక్కదారి పట్టిస్తున్న అనకొండలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇంతకాలం వీరి యొక్క అరాచకాలకు బలైన కింది స్థాయి ఉద్యోగులు హర్షాతిరేఖలను వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణ చర్యల కొరకే పరిమితం కాకుండా వీరు బుక్కిన నిధులను తిరిగి వీరి నుండి రికవరీ చేసి సంస్థ మనుగడకు ఉపయోగించాలని కింది స్థాయి ఉద్యోగులు కోరుతున్నారు. ఈ యొక్క సంఘటననే కాకుండా గతంలో కూడా ఈ అధికారులపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, అట్టి అవినీతి బాగోతాలు బయటకు రాకుండా పై స్థాయి అధికారులను ప్రసన్నం చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి ఇప్పుడు వీరు చేసిన అవినీతిపై విచారణ జరిపిస్తే అనేక అక్రమాలు బయటపడతాయని, నిధుల లేమితో బాధపడుతున్న గిరిజన సహకార సంస్థను కాపాడిన వారు అవుతారని సంస్థ కోసం పాటుపడే ఉద్యోగులు పై అధికారులను కోరుకుంటున్నారు.

## చలి పులి

**(మొదటి పేజీ తరువాయి..)**

పెరుగుతోంది. ఇంకా డిసెంబర్ రాకముందే ఏజెన్సీలోని గ్రామాలు మంచు దుప్పటి కప్పుకుంటున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రత క్షీణించడంతో చలి తీవ్రత అధికంగా ఉంటుంది. రాత్రి ఉష్ణోగ్రత కనిష్ట స్థాయికి చేరుకోవడంతో ఏజెన్సీ ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ముందుముందు కనిష్ట ఉష్ణోగ్రత మరింత తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో వైపు పగలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘవృతమై చిరు జల్లులు కరుస్తుండటంతో ఇప్పటికే వరి కోతలు కోస్తున్న రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చలి గాలుల తీవ్రత పెరగడంతో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. చలి విషయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు కోరుతున్నారు. అతి చలి వల్ల ఇన్ఫెక్షన్లు వస్తాయంటున్నారు. ప్రధానంగా అయ్యప్ప స్వాములు మార్నింగ్ వాకింగ్ చేసేవారు, చల్లి నంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాలని, చలి కోట్లు, జర్కిలు, మంకీ క్యాప్‌లు వంటి వాటిని ధరించాలని సూచించారు.

## కరాటేలో బ్లాక్‌బెల్ట్, గోల్డ్‌మెడల్ సాధించిన సుమన్




**జఫర్‌గడ్, నవంబరు21 ప్రభాతవార్త :** ఘట్కేసర్ మండల్ అనోజుగూడలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 36వ స్టేట్‌లెవల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జనగామ జిల్లా టెక్నికల్ డైరెక్టర్ జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన ఎల్మకంటి సుమన్ బ్లాక్ బెల్ట్ 3డాన్ జపాన్ డిప్లొమా గోల్డ్ మెడల్ (ఫస్ట్‌ప్రైజ్) సాధించాడు. స్టేట్ లెవల్స్ టోర్నమెంట్‌తో దాదాపు 600మందికిపైగా పాల్గొన్నారు. ఒకే ఒక్కడు ఎల్మకంటి సుమన్ తన గుండెధైర్యం, కండబలం పట్టుదల స్వయంకృషితో పోరాడి ఘనవిజయం సాధించాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ గోల్డ్‌మెడల్ సాధించిన ఎల్మకంటి సుమన్‌ను అభినందించారు. మరోవిజయం సాధించాలని కోరారు. 2023, జనవర 28న గోవాలో అంతర్జాతీయ టోర్నమెంట్‌కి ఎల్మకంటి సుమన్‌ను ఎంపికచేశారు.

## రాష్ట్రంలో 9 సీట్లపై కేంద్రీకరణ...

**(మొదటి పేజీ తరువాయి..)**

సీపీఎంగా మేమెప్పుడూ మా విధానాలను మార్చుకోలేదని, మొదటి నుంచి బీజేపీ వల్ల దేశానికి, ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి చెబుతున్నామని, టీఆర్ఎస్ ఆలస్యంగానైనా తెలుసుకొని మాతో కలిసి వస్తున్నందుకు సంతోషిస్తున్నామని తమ్మినేని అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా సీపీఎం కార్యాలయం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కూడా బీజేపీ వ్యతిరేక పోరాటంలోనూ, ఎన్నికల్లో తమతో కలిసి ప్రయాణం చేయాలని భావిస్తున్నారని అన్నారు. మునుగోడు ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాలు కొంత వేడెక్కాయని, బీజేపీ ప్రమాదం ముంచుకొస్తుందని, దానికి అడ్డుకట్ట వేసేందుకు సీపీఎం చేయగలిగిన ప్రయత్నాలన్నీ చేస్తుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టే ప్రయత్నంలో భాగంగా కవులు, కళాకారులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన వారితో సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని తమ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేరస్తామని, కేంద్రమైనా, రాష్ట్రమైనా ప్రజా సమస్యల పరిష్కారంలో ఉపేక్షిస్తే సహించేది లేదన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీఎం కేసీఆర్‌కు వివరించామని ఆయన సానుకూలంగా స్పందించారని తమ్మినేని తెలిపారు.

**– వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం 9 సీట్లపై కేంద్రీకరణ**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎంరాష్ట్రంలో 9 అసెంబ్లీ సీట్లపై కేంద్రీకరించిందని, అందులో ఖమ్మం జిల్లాలోనే 4 సీట్లు ఉన్నాయన్నారు. పొత్తులు లేకపోతే రాష్ట్రంలో 9 సీట్లలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల వరకే టీఆర్ఎస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీచేయాలని అంటుందని, అందువల్ల ఎన్నికల నాటికి పొత్తులపై ఒక రూపం వస్తుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికల గురించి ఆలోచించడం తొందరపాటు అవుతుందని, ఒక ప్రశ్నకు సమాధానంగా ఇచ్చారు. పాలేరులో ఎర్రజెండా ఎగురవేస్తామని అంటున్నారు కదా.? అని విలేఖరులు ప్రశ్నించగా ఇప్పుడే కాదు అనేక సార్లు అన్నాం... ఇక్కడే కాదు ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరవేస్తామని అంటున్నాం ఎర్రజెండా ఎగరాలనేదే మా తపన అన్నారు., ఎన్నికల్లో మీరు పాలేరు నుంచి పోటీ చేయబోతున్నారా.? అని ప్రశ్నించగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల్లో పోటీ చేయకూడదు, ఎవరు పోటీ చేస్తారనేది పార్టీ నిర్ణయిస్తుందని, అంతేకానీ వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని తమ్మినేని అన్నారు. అసలు పొత్తులు ఉంటాయా.? ఉంటే ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందనే దానిపై చర్చించలేదని అన్నారు. మీడియా సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, వీరభద్రం, విక్రంలు పాల్గొన్నారు.

# ముదురుతున్న వివాదం

**(మొదటి పేజీ తరువాయి..)**



ఓ ప్రధాన దారికి అడ్డంగా ముళ్ళకంచె వేసి, మూసేశారు. దీంతో డైరెక్టర్ ఆఫ్‌టౌన్ అండ్‌కంట్రీప్లానింగ్ అధికారుల అధికారిక అప్రూవల్స్‌ని నమ్మి, ఇందులో ప్లాట్లు కొనుగోలు చేసి, ఇళ్ళు కట్టుకుని నివాసముంటున్న అనేక మంది సాధారణ పౌరులకు ఇప్పుడు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. తనకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఉండబట్టే, దారిగా చెప్పబడుతున్న ఈ ప్రదేశంమీద న్యాయపరమైన హక్కులున్నాయని, రోడ్ బ్లాక్ చేసిన వారు వాదిస్తున్నారు. వారి వాదన సరికాదనే అధికారం ఎవ్వరికీ ఉండదు. అలా అని, నిలువునా ప్రజలు నడిచే దారిని మూసేస్తే, మరి అది పదిమందికి ఇబ్బంది కలిగించేదే. మాయబజ్జ రోడ్‌ని ఓపెన్ చేయడానికి పంచాయతీ ఈఓకి విశేష, లేదా విచక్షణాధికారాలుంటాయి. ఆయన తలచుకుంటే తన సిబ్బందితో అవసరమైతే పోలీస్ సాయంతో ఆ దారిని తెరిపించే వీలుంది. మరి ఆయన అంత పనిచేస్తారా అనేది అనుమానమే. నిజంగా హరికృష్ణ ఆ పనేకనుక చేస్తే.., రోడ్‌బ్లాక్ చేసిన వారు న్యాయపోరాటం చేస్తారు. "స్టేలు.., స్టేటస్‌కోలు..," ఉండనే ఉంటాయి. మరి ఇప్పుడేం చేయాలి. ఈ తిరుమలనగర్ వెంచర్ యజమాని రాచూరి సుబ్బారావు (సతీష్ చౌదరి తరఫున) లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ పరిస్థితుల్లో ఈఓ హరికృష్ణ సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మాయబజ్జ దారిని క్లియర్ చేస్తే, న్యాయపరమైన చిక్కులు తప్పవు. అసలా మాటకొస్తే ముందుగా నోటీస్ ఇవ్వాలి. నోటీస్ ఇవ్వగానే "ఛలోహైకోర్టు". సహజ న్యాయసూత్రాలే కాదుకదా, పక్కాగా ఓ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ అక్కడుంది. దాన్ని ఏం చేయలేరు. ఈ డాక్యుమెంటు పొందినవారికి హక్కులుంటాయి కదా. అలా అని ప్రజల గోడుని పట్టించుకోలేని గ్రామ పంచాయతీమీద ప్రజాగ్రహం తప్పదు. ఈ కష్టం పగవాడికి కూడా రాకూడదు. ఎలాగూ రికార్డెడ్‌గా ఈ దారి పంచాయతీకి అప్పగించబడింది కాబట్టి బలప్రయోగం ద్వారానైనా పరిస్థితిని చక్కదిద్దాలనే ఒత్తిడి ఉన్నతస్థాయినుంచి పంచాయతీమీద పడుతున్నది. ఇందులో ఎవరికి వారే పంతాలు పట్టింపులతో ఉన్నారు. "ఎవ్వరూ తగ్గేదేలే". ఏం జరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే పట్టణంలో వేసిన అనేక లేఅవుట్స్‌లో గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన "గ్రీన్‌బెల్ట్" విషయంలో మోసాలు జరుగుతున్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. తిరుమలనగర్‌లో కూడా వాస్తవంగా ఎంత కేటాయించాలో అంత విస్తీర్ణం లేదని అంటున్నారు. అధికారికంగా పంచాయతీకి సమర్పించిన బ్లూప్రింట్ ఒకటైతే, మరో డుప్లికేట్ మ్యాప్‌తో సబ్‌రిజిస్ట్రార్ వద్ద దొంగ రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తున్నది. అంతే కాదు, గతంలో బహుకరించిన ఓ గ్రీన్‌బెల్ట్‌ని, పట్టణానికి చెందిన ఓ వ్యాపారి కాజేసి, తన రియలెస్టేట్ వ్యాపారానికి అనుగుణంగా మలుచుకునేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. అదేంటో చూద్దాం.

**కోతమిల్లు యజమాని స్థలాన్ని కాజేసేందుకు కుట్ర :**

అశ్వారావుపేట గ్రామ పంచాయతీకి.., ఓ కోతమిల్లు యజమాని నుంచి ఇదివరలో సమకూరిన "గ్రీన్‌బెల్ట్" ని కాజేసేందుకు కుట్రలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ వ్యాపారికి ఈ పంచాయతీ స్థలానికి వెనుకన(గుర్రాలచెర్వు రోడ్‌లో) కొంత భూమి ఉన్నది. అందులో ప్రస్తుతం వెంచర్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐతే ప్రధాన రహదారికి చేరడానికి ఈ ప్రతిపాదిక రియలెస్టేట్ భూమికి వెసులుబాటు లేదు. దీంతో సదరు భూయజమానులు ఏం చేయాలో తోచక.,గ్రామ ప్రజల ఆస్తిమీద కన్నేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీన్ని మింగేస్తే ఇంచక్కా 40 అడుగుల అప్రోచ్ వచ్చేస్తుంది. ఇది అసలు కథ. కోతమిల్లు యజమాని నుంచి పంచాయతీకి ఈ స్థలం దఖలయి ఏళ్ళు గడిచిపోయిన పరిస్థితుల్లో..., అసలిక్కడ గ్రీన్‌బెల్ట్ అనేది ఒకటున్నదనే విషయాన్ని అందరూ మరచిపోయారు. దీన్ని అవకాశంగా తీసుకున్న ఆ వ్యక్తులు ఎలాగైనా కబ్జాచేసి.., తమ ఇళ్ళస్థలాల వ్యాపారానికి రాజమార్గంలా వాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తున్నది. నిజంగా ఇది సాధ్యపడితే ఆ వెంచర్‌కి రూ.కోట్లు పలుకుతాయి. ప్రజల ఆస్తిని వాడుకుని సొంత వ్యాపారాలు సాగించుకునేందుకు కొందరు పెద్దల సాయాన్ని కూడా కోరుతున్నారట. పంచాయతీవారు తక్షణం తమ భూమికి కంచె వేయకపోతే.., నిలువునా మింగేస్తారు సుమా.

# పోలీసులకు చిక్కిన చోరుడు

- 310 గ్రాముల బంగారు ఆభరణాలు, 70 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం
- రూ.95 వేల నగదుతో పాటు ఇత్తడి, ఆలయ పూజా సామాగ్రి రికవరీ
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్



*కొత్తగూడెం క్రైం, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
ఇతను ఇప్పటి నుంచి కాదు 2015 సంవత్సరం నుంచి చోరీలకు పాల్పడుతూ పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న గుగులోత్ రంజిత్‌ను విశ్వసనీయ సమాచారం మేరకు ఇల్లెందు సీఐ రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలను వెల్లడించారు. 2015లో ఇల్లెందు పట్టణంలో మూడు చోరీలు, 2017లో ఒక చోరీ, 2020లో మూడు చోరీలు, 2021లో మూడు చోరీలు, 2022లో ఒక హత్య, నాలుగు చోరీలు మొత్తం 15 నేరాలలో నింధితుడిగా ఉన్నారని అన్నారు. ఈ నేరాలలో 6 గ్రేవ్, 9 నాన్ గ్రేవ్ నేరాలున్నాయని, ఇతను వరుసగా చోరీలు చరేస్తూ రాత్రి పూట ఇండ్ల తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించి కొట్టి పంపుతానని, రోకలిబండతో బెదిరిస్తూ మహిళల మెడలో ఉన్న ఆభరణాలను, ఇంట్లో వారి వద్ద ఉన్న బంగారం, వెండి, డబ్బులు దోచుకుంటున్నాడు. అదే విధంగా దేవాలయాల్లో తాళాలు పగులగొట్టి దేవతల విగ్రహాలు, హుండీలోని డబ్బులను చోరీ చేస్తుంటాడన్నారు. అదే క్రమంలో 2021 నవంబర్ నెలలో సత్యనారాయణపురం కోడిపందేలా వద్ద నింధితుడు గుగులోత్ రంజిత్‌కు, మరీదు సోమయ్య అనే వ్యక్తికి కోండిపందెం విషయంలో జరిగిన గొడవ మనసులో పెట్టుకొని ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో సోమయ్య ఇంటి వెనుక తలుపులకు డ్రిల్లింగ్ ద్వారా రంధ్రం చేసి లోనికి ప్రవేశించి తన వెంట తెచ్చుకున్న రోకలి బండతో మరీదు సోమయ్య తలపై కొట్టి తీవ్రంగా గాయపర్చి చంపాడని, అడ్డువచ్చిన అతని భార్యను కూడా రోకలిబండతో కొట్టి గాయపర్చాడని, తరువాత కాకతీయ నగర్‌లో ఒక ఇంటికి చోరీకి వెళ్లి భార్యాభర్తలను రోకలిబండతో కొట్టి గాయపర్చాడని, తరువాత కూరగాయల మార్కెట్ వద్ద శివాలయంలో వాచ్‌మెన్‌కు రోకలిబండతో తలపై కొట్టగా, తలపగిలి చికిత్స పొందుతున్నాడన్నారు. పట్టుబడిన ఇతని వద్ద నుంచి 310 గ్రాముల బంగారు ఆభరణాలను, 70 గ్రాముల వెండి వస్తువులను, రూ.95 వేల నగదు, ఇత్తడి వస్తువులు, హనుమాన్ దేవాలయంలో చోరి చేసిన సువర్చల దేవి అమ్మవారి పంచలోహ విగ్రహం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటి మొత్తం విలువ రూ.20 లక్షలు ఉంటుందని అన్నారు. నింధితుడిని సోమవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతందని అన్నారు. చాకచక్యంగా చోరుడిని పట్టుకున్నందుకు డీఎస్పీ రమణమూర్తి, సీఐ రాజు, హెడ్‌సీ కృష్ణయ్య, బాలు, సలీముద్దీన్, నాగరాజు, నాగేశ్వరరావు, హోం గార్డులు బాబు, దుర్గారావులను ఆయన అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### భవనంపై నుంచి జారిపడి తాపీమేస్త్రీ మృతి

*సుజాతనగర్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి కాలుజారి పడి తాపీమేస్త్రీ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. సుజాతనగర్ మండలం కేశవాపురం గ్రామానికి చెందిన తిరుమలకొండ నరేష్ (30) నాయకులగూడెం గ్రామానికి చెందిన వెంచర్‌లో భవన నిర్మాణంలో తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. ప్రతీరోజు లాగానే సోమవారం కూడా నగేష్ పనికి వెళ్లి రెండో అంతస్టులో నిర్మాణం చేస్తుండగా నిర్మాణంలో ఉన్న గోడకు కాలు మోపడంతో గోడ కూలిపోయింది. దీంతో అదుపుతప్పి కాలుజారి కింద ఉన్న మెట్టుపైన తల గుద్దుకోవడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న సుజాతనగర్ ఎస్సై తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# 'గూడెం'లో వరుస హత్యలు

- భయాందోళన చెందుతున్న ప్రజలు
- వ్యక్తిగత కక్షతోనే యువకుడి దారుణహత్య...
- పోలీసులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్న జనం
- విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరబాబు

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
ఫైటింగ్ సీన్స్... హత్యలు... కిడ్నాపింగ్ ఇవన్నీ మనం ఎక్కువగా సినిమాల్లోనే చూస్తుంటాం... అప్పుడప్పుడు బయట జరుగుతున్నాయని వింటుటాం.. కానీ కేవలం నెల రోజుల వ్యవధిలోనే జిల్లాకేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో వరుస హత్యలు జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అతి దారుణంగా, కిరాతకంగా జరిగిన ఈ హత్యలను చూసిన వారు మరింతగా భయపడుతున్నారు. ఒకడు తలపై సిమెంట్ ఇటుకతో కొట్టి చంపితే.. మరొకడు పదునైన కత్తితో ఎక్కడ పడితే అక్కడనరికి హత్య చేశాడు. ఈ హత్యలన్ని ఇద్దరు స్నేహితుల మధ్యనే జరుగుండటం విశేషం. పాతకక్షలే ఈ హత్యలకు దారి తీస్తున్నాయి. అయితే తాజాగా ఆదివారం రాత్రి జరిగిన దారుణహత్య వెనుక ఎన్నో విషయాలు దాగి ఉన్నాయన్నట్లు తెలుస్తోంది. అయితే ఒకప్పుడు స్నేహితులుగా ఉన్న మృతుడు, నింధితుడు... చంపుకునేంత శత్రుత్వం ఎందుకు పెరిగింది... దానికి కారణాలు ఏంటి.. పథకం ప్రకారం చంపాల్సిన అవసరం ఏముంది... అసలు గతంలో ఏం జరిగింది... ఇలా ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. అయితే ఇక్కడ మాత్రం ఓ యువతి కోసమే ఇద్దరు స్నేహితులు గొడవ పడి చంపుకునేందుకు కూడా వెనుకాడలేదని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...



వ్యక్తిగత కక్షతో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రి కొత్తగూడెంపట్టణంలో సంచలనం రేకెత్తించింది. కొత్తగూడెం టూటౌన్ పోలీసుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి... పట్టణంలోని గణేష్‌టెంపుల్ ఏరియాకు చెందిన రాహుల్‌రెడ్డి (30) గతంలో ఓ ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో మేనేజర్‌గా పనిచేశాడు. తండ్రి సింగరేణి ఉద్యోగి కావడంతో ఉద్యోగం రీత్యా కుటుంబం కొంతకాలం భూపాలపల్లి వెళ్లింది. అప్పటి నుంచి రాహుల్‌రెడ్డి ఒక్కడే ఇక్కడ ఉంటున్నాడు. అయితే తాను డయాగ్నస్టిక్ సెంటర్లలో పనిచేస్తున్న సమయంలో అక్కడే పనిచేసే ఓ యువతితో ఇతనికి సాన్నిహిత్యం ఏర్పడింది. అయితే అతని స్నేహితుడు అయిన జానకీరాంతో కూడా సదరు యువతికి మధ్య ప్రేమవ్యవహారం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సదరు యువతి జానకీరాంను వదిలిపెట్టి రాహుల్‌రెడ్డితో క్లోజ్‌గా ఉంటోంది. ఇది జీర్ణించుకోలేని జానకీరాం గతంలో గొడవకు దిగాడు. అయితే మృతుడు, సదరు యువతి ఇద్దరు కలిసి గతంలో జానకీరాంపై త్రీటౌన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి కక్ష పెంచుకున్న జానకీరాం అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో మృతుడు, నింధితుడు ఇద్దరు పాత గొడవలు మరిచి స్నేహితులుగా ఉంటున్నారు. అయితే రాహుల్‌రెడ్డి వరంగల్‌లో ఉంటున్నాడు. ఎలాగైనా రాహుల్‌ను హత్యచేయాలని నిర్ణయించుకున్న జానకీరాం శ్రీరాంపూర్ నుంచి ముందుగానే కొత్తగూడెంకు వచ్చి రాహుల్‌రెడ్డికి కాల్ చేసి ఇద్దరం కలవాలని, వెంటనే నువ్వు రావాలంటూ ఫోన్ చేసి పిలిపించాడు. ఈ క్రమంలో ఇద్దరు కలిసి ఆదివారం రాత్రి సీఆర్‌ఫీ క్యాంపు కుంట మధ్య శివారు రోడ్డు ప్రాంతానికి వెళ్లారు. ఇద్దరు మద్యం సేవించారు. రామవరంలోని సీఆర్‌పీ క్యాంపులో నివాసాల సమీపంలో ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో మద్యం సేవించిన తరువాత ఇద్దరి మధ్య ఘర్షణ తలెత్తడంతో జానకీరాం తనతో తీసుకొచ్చిన పదునైన ఆయుధంతో రాహుల్‌రెడ్డిని వెంటాడాడు. అక్కడే ఓ ఇంట్లోకి చొరబడిన రాహుల్‌పై జానకీరాం తన వద్ద ఉన్న కత్తితో విచక్షణారహితంగా హత్యచేసి పారిపోయాడు. కొత్తగూడెం డీఎస్పీ గుడ్ల వెంకటేశ్వరబాబు, వన్‌టౌన్ సీఐ బత్తుల సత్యనారాయణ, టూటౌన్ సీఐ లావుడ్యా రాములు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనుమనితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

**- భయాందోళన చెందుతున్న ప్రజలు**

కొత్తగూడెంలో వరుసగా హత్యలు జరుగుతుండటంతో ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో బయటికి వెల్లాలంటేనే జనం జంకుతున్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే రెండు హత్యలు జరగడంతో మరింత ఆందోళన పడుతున్నారు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయా, లేవా, బైక్‌పై వెళ్లే వారికి హెల్మెట్ ఉందా లేదా అంటూ ఫోటోలు తీసి అప్‌లోడ్ చేసే పనిలో పోలీసులు పడ్డారని... దీనివల్ల ఎలాంటి నేరాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని, అందుకే రౌడీయిజం మరింతగా పెరిగిపోతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు బైక్‌పై ఫ్యామిలీలు వెళ్తుంటే ఆపని పోలీసులు ఇప్పుడు వెనుక సీటులో మహిళలు కూర్చున్నా ఆపడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినతరంగా అమలు చేస్తున్న వారు శాంతిభద్రతల పరిరక్షణలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలకేంద్రాల్లో పెట్రోలింగ్ పెంచి ఇలాంటి హత్యలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరబాబు**

ఆదివారం రాత్రి జరిగిన హత్య ఘటనలో నింధితుడు జంజర్ల జానకీరాంను సోమవారం తెల్లవారు జామున 6 గంటలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఈమేరకు కొత్తగూడెం టూటౌన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేవంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు వివరాలు వెలల్డఇంచారు. సీఆర్‌పీ క్యాంపునకు చెందిన జంజర్ల జానకీరాం ప్రస్తుతం శ్రీరాంపూర్‌లో ఉంటున్నాడు. నింధితుడు జానకీరాం సోదరుడిపై సెప్టెంబర్ నెలలో మృతుడు రాహుల్ కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినాడు. అట్టి కేసు విషయంలో జానకీరాం మృతుడిపై పగను పెంచుకొని ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో మృతుడు, నింధితుడు ఇద్దరు కలిపి సీఆర్‌పీ క్యాంపులో మద్యం సేవించారు. జానకీరాం ముందే పథకం ప్రకారం తన బ్యాగులో నుంచి తల్వార్ తీసి రాహుల్‌పై విచక్షణా రహితంగా దాడి చేశ్రాడు. అంతలో రాహుల్ అక్కడి నంచి లేచి పరిగెత్తుకుంటూ పక్కనే ఉన్న ఇంట్లో పారిపోయాడు. అక్కడికి జనాలు వస్తున్న అలికిడి విని అక్కడ నుంచి పారిపోయాడు. ఆ తరువాత రాహుల్ చనిపోయాడని తెలిసి పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొగిపోయాడు. నింధితుడి వద్ద నుంచి తల్వార్, రెండు మొబైల్స్, రక్తంతో తడిసిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు.




## ఈ నెల 25న ఉచిత నేత్రవైద్యశిభిరం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ స్టేట్ గౌట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఎస్ఆర్ఈఏ) భద్రాచలం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యాలయ భవనం నందు ఉచిత నేత్రవైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు డివిజన్ ప్రెసిడెంట్ జీ.భూషణ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిభిరాన్ని మెడివిజన్ కంటి ఆసుపత్రి హైద్రాబాద్‌చే నిర్వహిస్తున్నట్లు, కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు హైద్రాబాద్ ఉచితంగా ఆసుపత్రి వారే తీసుకుని వెళ్లి మరలా తీసుకుని వస్తారని తెలియజేశారు. నేత్రపరీక్షలకు వచ్చే వారు తమ వెంట (ఈహెచ్‌సీ)ను తప్పకుండా తీసుకురావాలని తెలియజేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సెక్రటరి జీ.వెంకన్న, ట్రెజరర్ ఎస్.హనుమంతరావు, ఎం.ఏ.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు వెండి పల్లెం బహూకరణ

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రత్యేక పూజాకైంకర్యాలకు ఉపయోగించేందుకు 1కేజీ బరువు గల వెండి పళ్ళెంను ఖమ్మం జిల్లాలోని మధిరకు చెందిన వేణుబాబు, ఉమామహేశ్వరి దంపతులు సోమవారం దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ వెండి పళ్ళెం విలువ రూ.70వేలు అని తెలియజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన వీరు దర్శనం అనంతరం పళ్ళెంను సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మవారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద వితరణ గావించారు.

## భారత క్రికెట్ జట్టుకు ఎంపికైన త్రిషకు నెహ్రూ కప్ నిర్వాహకుల అభినందనలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భారత అండర్ 19 మహిళా జట్టుకు ఎంపికైన పట్టణానికి చెందిన జిమ్‌రామ్‌రెడ్డి కూతురు జి.త్రిషకు నెహ్రూ కప్ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు భద్రాచలంలో సోమవారం సాయంత్రం కేక్ కట్ చేసి త్రిషకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్‌రాజు, ఉపాధ్యక్షులు మడిపల్లి నాగార్జునలు మాట్లాడారు. భద్రాచలంకు చెందిన యువ కెరటం త్రిష అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని ప్రశంసించారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలానికి చెందిన ఈ చిన్నారి నిరూపించిందని, వారి తల్లిదండ్రులు ఈ చిన్నారిని తీర్చిదిద్దిన వైనం, లక్ష్యాన్ని చేరుకున్న విధానం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, గుమ్మలూరు శ్రీనివాసరావు, పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ యువతలో ఎంతో ప్రతిభ

**-యువత క్రీడల్లో రాణించాలి**

**-వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఏఎస్పీ రోహిత్‌రాజ్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఏజెన్సీలోని యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, అట్టి ప్రతిభను పలు క్రీడా పోటీల్లో చాటి చెప్పి క్రీడల్లో యువత రాణించాలని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో ఉన్న దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న దుమ్ముగూడెం మండల స్థాయి



వాలీబాల్ పోటీల ముగింపు వేడుకలను భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ సోమవారం హాజరయ్యారు. గత నాలుగు రోజులుగా సుమారు 50 టీంలు ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ చేతులమీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. మొదటి బహుమతిని కొత్తమారేడుబాక టీం కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతిని కోయనర్సాపురం గ్రామానికి చెందిన టీం కైవసం చేసుకుంది. విజేతలకు ఏఎస్పీ చేతులమీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. అలాగే టోర్నమెంట్‌లోని ఉత్తమ ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. దుమ్ముగూడెంలోని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్‌లను, పోలీసు సిబ్బందిని ఏఎస్పీ అబినందించారు.

## ఆర్టీసీ ఉద్యోగి ఆరోగ్యం సంస్థ బాధ్యత

*భద్రాచలం ప్రభాతవార్త :*



ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ఆరోగ్య శిబిరాన్ని భద్రాచలంలో ఆర్టీసీ రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సందర్శించి శిబిరం జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించారు. ఈ శిబిరంలో 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఉద్యోగి ఎలాంటి సందేహం లేకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎంతగొప్ప పనిముట్టు ఉన్నా ఏ సంస్థకైనా మానవనరే గొప్ప ఆయువు పట్టు అని ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంస్థ ఉన్నతికి తోడ్పడాలని సూచించారు. భద్రాచలంలో 18-11-2022న ప్రారంభమై 23-11-22న ముగుస్తుందని, మొత్తం 410 మంది ఉద్యోగులు మంది మహిళా ఉద్యోగినులకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. డీ.బాలాజీ అనే డ్రైవర్‌కి ఇసిజిలో కొన్ని మార్పులు ఉండటం గమనించిన వెంటనే ప్రాథమిక చికిత్స చేసి తార్నాక ఆస్పత్రి హైదరాబాద్‌కి పంపించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ నర్సింహారావు, సిఐ గౌతమి, అల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘనసన్మానం

*చర్ల, ప్రభాతవార్త :*



మండలంలోని చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావును స్థానిక బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోయం రాజారావు మాట్లాడుతూ .. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేరళలో నిర్వహించిన రూరల్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్రం ముగ్గురు సర్పంచ్‌లు పాల్గొనగా అందులో సర్పంచ్ కృష్ణార్జునరావు ఒకరని, కృష్ణార్జునరావు సర్పంచ్‌గా ఎన్నికైన కాలం నుండి చర్ల పంచాయతీ ప్రజలకు నిరంతరం ప్రజాసేవలో ఉంటూ అటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే మేజర్ గ్రామపంచాయతీలో పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తున్నారని అన్నారు. పార్టీ మండల సహాయ కార్యదర్శి అలెం ఈశ్వర్, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమళ్ళ వరప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు కాకి అనిల్, మండల మహిళా అధ్యక్షురాలు పోలూరి సుజాత, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో చేపపిల్లలను వదిలిన ప్రజాప్రతినిధులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు చెరువుల్లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను సోమవారం వదిలారు. మండల పరిధిలోని అచ్యుతాపురం, చిన్ననల్లబెల్లి, గుబ్బలమంగి ప్రాజెక్టులలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా సుమారు 4 లక్షల చేపపిల్లలను వదిలిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిదులు మాట్లాడుతూ.. చేపపిల్లలను సంరక్షించుకుని మత్స్యసంపద పెరిగేలా ఆయా గ్రామాల రైతులు సహకరించాలని వారు తెలిపారు. అచ్యుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, మద్ది రాము, యంబడి అర్జున్, జిలకర్ర గంగరాజు, జంగిడి రాము, తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి -టిపిటిఎఫ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో(కేజీబీవీ) కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు మునిగడప రామాచారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేజీబీవీ లలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలపై నిర్వహిస్తున్న మొదటి దశ నిరసన




కార్యక్రమంలో భాగంగా, భద్రాచలం కేజీబీవీ ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. నిరసన అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనెల 26న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసనను, వచ్చేనెల మూడవ తేదీన విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ ముందు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది గురుకులం స్థాయిలో విధులు నిర్వహిస్తున్నందున వారితో సమానంగా అన్ని రకాల సెలవులను, హెల్త్ కార్డులను అనుమతించాలని, పని ప్రదేశాలలో మహిళా ఉపాధ్యాయులను రాత్రి విధుల నుండి తొలగించి మ్యాట్రిన్లను నియమించాలని, కళాశాలలుగా ఉన్నతీకరించిన కేజీబీవీలలో అదనపు సిబ్బందిని, ఖాళీగా ఉన్న పోస్టులలో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని, విద్యార్థులకు సరిపడా గదులు, ఫర్నిచర్, యూనిఫామ్‌లు అందించాలని కోరారు. బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, నవంబర్ 21 - ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. సుజాతనగర్ మండలం సర్వారం గ్రామానికి చెందిన ధరావత్ దేవిక, లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామానికి చెందిన తెల్లం వీరబాయమ్మ, పాల్వంచ మున్సిపాలిటీ నెహ్రునగర్‌కు చెందిన వీరన్న, ఇల్లెందు మండలం కాకతీయ నగర్‌కు చెందిన బండారి నర్సుబాయి, చర్ల మండలం దేవరపల్లికి చెందిన పాయం రమణలు తమ



ధరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, సీతారాం నాయక్, సుధాకర్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గోదావరి నదీహారతి

**-కార్తీకశోభతో కలకలలాడిన శైవక్షేత్రాలు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** కార్తీకమాసం సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కృష్ణపక్షంలు సోమవారం పవిత్ర గౌతమీనది అయిన గోదావరమ్మ ప్రత్యేక హారతిపూజ నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి భద్రాచలంనకు వందలాది మంది భక్తులు చేరుకుని ఉదయం నుండి గోదావరి పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాసాలతో పుణ్యక్షేత్రంలో ఉన్నటువంటి దేవాలయాల నందు 365 ఒత్తులు గల దీపాలను వెలిగిస్తూ





భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. భద్రాచలం ఎటుచూసినా ఇతర ప్రాంతాల భక్తులతో పాటు స్థానిక భక్తులతో గోదావరి స్నానఘట్టాలు, దేవాలయాలు కోలాహలంగా మారాయి. ఈ పవిత్రదినం రోజున దేవాదాయ శాఖ అధికారులు గోదావరి నది ఒడ్డున ప్రత్యేక అలంకరణలతో వేదిక ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులను ఏర్పాటు చేశారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నుండి ఈవో శివాజీ ఆధ్వర్యంలో వేదపండితుల సమక్షంలో మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరి గోదావరి నది వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన వేదిక నుండి గోదావరి తల్లికి పసుపు, కుంకుమ, పువ్వులతో ప్రత్యేక పూజలను నిర్వహించి దుస్తులు, గాజులు సమర్పించారు. ఈ సమయంలో గోదావరి నది సమీపంలో వందలాది మంది భక్తులు నదీ హారతి కార్యక్రమాన్ని కల్లారా చూసి తపించారు.



దేవాదాయ శాఖ అధికారులు బాణాసంచాలను పేల్చి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఇదే సందర్భంలో అనేక మంది భక్తులు గోదావరి మాతకు పసుపు, కుంకుమలు, పుష్పాలు సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గంగమ్మను కోరుకున్నారు. అనంతరం వేదపండితుల వేదమంత్రాల నడుమ ఆలయ అర్చకులు గోదావరి నదికి హారతులను ఇచ్చారు.

**-కార్తీకశోభతో కలకలలాడిన శైవక్షేత్రాలు**

కార్తీకమాసం చివరాంఖమునకు చేరుకోవడంతో పాటు చివరి సోమవారం భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఉన్న తెల్లవారుజామునుండి పుణ్యస్నానాలు ఆచరించి శైవక్షేత్రాల్లో దీపారాధనలు చేస్తూ ఆలయాల్లో లక్ష పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయాలన్ని శివనామస్మరణతో మారుమ్రోగాయి. ప్రతి దేవాలయం నందు కార్తీక దీపారాధనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల ప్రాంగణాలలో భక్తులు ఏర్పాటు చేసిన దీపాలంకరణలతో దేవాలయాలు కార్తీకశోభను సంతరించుకున్నాయి. ప్రత్యేకంగా భద్రాచలంలోని సాయిబాబా ఆలయానికి సమీపంలో ఉన్న శివాలయం నందు ఏర్పాటు చేసిన దీపారాధన మహోత్సవం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.






## దళారులను నమ్మి మోసపోవద్దు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**




పోడు రైతులు పోడు భూముల సర్వేల కోసం దళారుల ం నమ్మి మోసపోవద్దని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం క కయ్య అన్నారు. సోమవారం మండలంలోని లచ్చగూడెం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసి పోడు భూముల గ్రామసభలో ఆయ రైతులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పోడు రైతుల సంక్షేమార్థం ప్రతిష్టాత్మకంగా చేపట్టి పోడు భూముల సర్వే ప్రక్రియ స్థానికంగా ఏర్పాటు చేసుకు న్న కమిటీల ఆధ్వర్యంలో ముమ్మరంగా కొ సాగుతున్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆ ంతరం లచ్చగూడెం గ్రామంలో ఉ న్న ప్రభుత్వ పాఠశాల ం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కేవి శ్రీనివాసరావు, యంపీడీవో బాలరాజు, ఎంపీవో గణేష్‌గాంధీ, ఎఫ్ఆర్‌వో హూస్సేన్, స్థానిక సర్పంచ్ జోగ రేణుక, యంపీటీసీ పూనెం స్వప్న, జోగ లక్ష్మణ్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్ల చోరీని ఛేధించిన పోలీసులు

**-16 మోటార్లు స్వాదీనం**

**-7గురు నిందితుల గుర్తింపు**

**-నలుగురు పట్టివేత, ముగ్గురు పరారీ**

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 21**



కారేపల్లి, కామేపల్లి మండలాలపరిదిలో గత కొంతకాలంగా విద్యుత్‌మోటార్లు దొంగిలిస్తున్న ముఠా ఆచూకిపై కామేపల్లి, కారేపల్లి పోలీసు సిబ్బంది నిఘా వేసి చోరీకి గురైన 16 విద్యుత్ మోటార్లను స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబందించి 7గురు నిందితులను గుర్తించగా నలుగురు పోలీసులకు చిక్కారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి...ఖమ్మం సిపి ఆదేశాల మేరకు ఏసిపి బస్వారెడ్డి నేతృత్వలో కారేపల్లి రూరల్ సిఐ ఆరిఫ్ ఆలీఖాన్, ఎస్ఐ పి రామారావు, కామేపల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్‌ల ఆద్వర్యంలో విద్యుత్ మోటార్ల చోరీ కేసును ఛేధించగలిగారు. కామేపల్లి, కారేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో 9 మంది రైతులు ఇటీవల విద్యుత్ మోటార్లు చోరికి గురయ్యాయని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసారు. ఈ క్రమంలో పూర్తిస్తాయి దర్యాప్తు చేసిన పోలీసులు కారేపల్లి క్రాస్‌రోడ్ సమీపంలో సుబాబుల్ తోట వద్ద అనుమానితులుగా ఉన్న వ్యక్తులను విచారించగా చోరీకి గురైన మోటార్లు లభించాయి. కామేపల్లి మండలం కెప్టెన్ బంజరకు చెందిన చిరునోముల నవీన్, చిన్ని కుమార్, గుణకంటి వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు మొగలి ఉపేందర్, ఈసం ప్రేమ్ కుమార్, గుంపెల్లి నాగేంద్రబాబు, బి వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లు చెప్పారు. దీనికి సంబందించిన కారేపల్లి సిఐ ఆలీఖాన్ మాట్లాడుతూ కామేపల్లి మండలానికి చెందిన చోరీకి గురైన మోటార్లు రూ. 2 లక్షల 13 వేలు, కారేపల్లికి చెందిన 3 మోటార్లకు సంబందించి రూ. 82తోపాటు రూ. 2లక్షల 95 వేల విలువగల మోటార్లు గుర్తించామన్నారు. స్వాదీనం చేసుకున్న మోటార్లకు కోర్టుకు అప్పగిస్తామని చెప్పారు. ఇటీవల కాలంలో విద్యుత్ మోటార్లు ట్రాన్స్‌పార్మర్లకు సంబందించి జరిగిన దొంగతనాలపై పూర్తిస్తాయి విచారణ నిర్వహిస్తున్నామని దీనికి బాద్యులైనవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది శంకర్, సీతారం, ఉపేందర్, సీతారాం పాల్గొన్నారు.




# ఘనంగా జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటలపోటీలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*

జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు స్థానిక ప్రగతి మైదాన్‌లో ఘనంగా జరిగాయి. పోటీలను డీఎంహెచ్‌వో దయానందస్వామి, జిల్లా సంక్షేమాధికారి వరలక్ష్మి ప్రారంభించారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు మంచి ఖ్యాతి లభిస్తుందన్నారు. క్యారంబోర్డు , చెస్, ట్రైసైకిల్ రేస్, షాట్‌పుట్, జావిలింక్ త్రో, రన్నింగ్ రేస్ మొదటి స్థానంల్లో నిలిచిన క్రీడాకారులు శిరీష, జశ్వంత్, ఆదామి నవీన్, వికాస్, సత్యనారాయణ,రాకేష్, శ్రవణ్, కుమార్‌స్వామి, తేజ, సందీప్, నరేంద్ర, బాలకృష్ణ, అంకిత, ఐలయ్య,. నర్సయ్య, కరుణాకర్, జరుబాబులను రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపిక చేశారు. మొత్తం 280 మంది దివ్యాంగులు పోటీలకు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్, తహసీల్దార్ రామకృష్ణ, విద్యా కో ఆర్డినేటర్ సైదూలు, సీడీపీవో లెనీనా, కనకదుర్గ పీఈటీలు మంగీలాల్, రాము, సీహెచ్ లక్ష్మణ్, సత్తిబాబు, సిద్దయ్య, శ్రీణివాస్ శ్రావణ్‌కుమార్, బేబీ, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 24న జిల్లాస్థాయి ఈత ఎంపికలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*

ఈ నెల 24వ తేదీన కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి ఉభయ జిల్లాల స్థాయి ఈత ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే వారు జనన ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, పత్రాలతో హాజరు కావాలని, ఎంపికైన వారు ఈ నెల 27, 28 తేదీల్లో సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మరింత వివరాల కోసం 9866923395, 9908053539 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## జీవీకే ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియామకాలు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*

జీవీకే ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగ నియామకాలను చేపట్టనున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. ఈ నెల 23, 24 తేదీల్లో జీవీకే ఈఎంఆర్ఐ సంస్థలో ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక సెట్ జిరాక్సు కాపీలను తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని, బీటెక్ మెకానికల్ పాసై ఉండాలని సూచించారు. సంవత్సరం అనుభవం ఉండా లని, ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఇంటర్వ్యూలు ఉంటాయని, మరింత సమాచారం కోసం 9100799699 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## గంటాకు సంగీత రత్న పురస్కారం

*ములకలపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :*



నిరుపేద కుటుంబంలో జన్మించి సంగీతం అంటే మక్కువతో వ్యయ, ప్రసాయలకు ఎదురొడ్డి చివరకు సఫలీకృతుడయ్యారు ములకలపల్లికి చెందిన గంటా రమేష్. హైదరాబాద్‌లో కళానిలయంలో ఆల్ ద బెస్ట్ అకాడమీ 17వ వార్షికోత్సవం సందర్భంగా విశిష్ట ప్రతిభా పురస్కారాల ప్రధాన మహోత్సవంలో ఆదివారం తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య, తెలంగాణ హైకోర్టు జడ్జి ఎస్.నందల చేతులమీదుగా సంగీతరత్న పురస్కారం అందుకున్నారు. సంగీతరత్న పురస్కారం అందుకున్న గంటా రమేష్‌కు ములకలపల్లిలో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, తోటి స్నేహితులు, ములకలపల్లి వాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## నేడు సీఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*కొత్తగూడెం, నవంబర్ 21 - ప్రభాతవార్త:*



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మద్యాహ్నం 3 గంటలకు స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జీఎం పర్సనల్ ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ విశ్వనాథమహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేసి తగిన ఆయుర్వేద మందులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వడం జరుగుతుందని, డెంగ్యూ, వైరల్ ఫీవర్, బీపీ, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుంచి ఎలా కాపాడుకోవాలో సూచనలు చేస్తారని అన్నారు. సింగరేణి, పరిసర ప్రాంత ప్రజలు, సింగరేణీయులు పాల్గొనాలనికోరారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*సుజాతనగర్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగించాలని, మండల ప్రజలకు మరింత చేరువయ్యేలా నాయకత్వం పనిచేయాలని సీపీఐ జిల్లా కర్యాదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. మండల కేంద్రంలోని రజబ్ ఆలీ భవన్‌లో మండల రెండవ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇప్పటికే మండలంలో సీపీఐ తిరుగులేని శక్తిగా ఎదిగిందని, ఎన్నో కుటుంబాలు ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ ఎదుగుదల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పది మాసాల్లో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ప్రతీ కార్యకర్త సైనికుడిలా మండలంలో ఉన్న ప్రతీ గడపకు పార్టీని తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూక్యా దస్రు, కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, భాస్కర్ పొదిల శ్రీనివాస్, బండి రమేష్, ముక్కెర మురళి, కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, చిట్లూరి కిషోర్‌లు పాల్గొన్నారు.

## ట్యాంకర్‌ను ఢీ కొట్టిన కారు

**- ఆరుగురికి గాయాలు**

**- పోలీస్‌స్టేషన్ సమీపంలో ఘటన**

*జూలూరుపాడు, నవంబర్ 21 - ప్రభాతవార్త:*



ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టిన సంఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. సోమవారం తెల్లవారు జామున జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో ఇది జరిగింది. వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతానికి చెందిన రమేష్, శ్రీకాంత్, కృష్ణ, సిద్వీశ్వర్, మధుసూధన్, మల్లికార్జున్‌లు ఆరుగురు కలిసి పాల్వంచలోని తమ బందువుల కర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు కారులో హైదరాబాద్ నుంచి పాల్వంచ వెళ్తున్నారు అదే సమయంలో ట్యాంకర్ కొత్తగూడెం నుంచి ఖమ్మం వైపు వెళ్తుంది. ఈ క్రమంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో పాల్వంచ వైపునకు వెళ్తున్న కారు ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయలయ్యాయి. వీరిలో సిద్దీశ్వర్ తలకు తీవ్ర గాయాలు కాగా కోమాలోకి వెళ్లగా డ్రైవర్ శ్రీకాంత్ కాలు, చెయ్యి విరిగింది. ఓనర్ రమేష్ తలకు గాయమైంది. వీరి ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను వైద్య చికిత్సలు అందించేందుకు 108లో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం అందించేందుకు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పోటు గణేష్ సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*

కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా రామవరంలోని ఆరో వార్డు వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, సత్యనారాయణరెడ్డి, చిలకబత్తుల గోవర్ధన్, సరోజ, జెట్టి మోహన్, కృష్ణ, శ్రీనివాస్, కనకరాజు, ఈశ్వర్, సబ్బని రవిలు పాల్గొన్నారు.



## ముదిరాజ్‌లను బీసీ-ఏ కేటగిరిలోకి మార్చాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్థానిక తాతగుడి సెంటర్‌లో ఉన్న ముదిరాజ్ ఆర్చి వద్ద జెండాలు ఎగరవేసి ఆ సంఘం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాగం నర్మలానందం ముదిరాజ్, సాయిబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ .. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ కేటగిరిలో ఉండడం వలన విద్య,ఉపాధి అవకాశాలలో వెనుకబడి ఉన్నారని, గత ప్రభుత్వాలు ముదిరాజుల స్థితిగతులపై అధ్యాయనం చేసి వారిని బీసీ -డీ కేటగిరిలో నుండి బీసీ -ఏ కేటగిరిలోకి మారుస్తూ జీవోలు జారీ చేశారని, అట్టి జీవోలను ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వలన ముదిరాజ్‌లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముదిరాజ్‌లను బీసీ -ఏ కేటగిరిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని అన్నారు. మత్స్యకార సొసైటీలలో ముదిరాజ్‌లు సభ్యులుగా చేరి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబటి అర్జున్, పాండవుల చిన్నారావు, పోతురాజు నరసింహారావు, పసుపులేటి నాగార్జున, చిటమట నాగు, బండారు చామకూరి పురుషోత్తం, శ్రీహరి, గొడుగు కృష్ణ, పోతురాజు శివ, తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ దోపిడి దొంగల తరపున మోడీ

**- అటవీ సంరక్షన నియమాలు**

**2022ను ఉపసంహరించుకోవాలి**



కొత్తగూడెం, నవంబర్ 21 - (ప్రభాతవార్త): దివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం నిర్వహించారు. ముక్తి సత్యం, కెచ్చెల రంగారెడ్డి, బానోత్ ఉక్లా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, మిడియం బాబురావులు పాల్గొని మాట్లాడుతూ... అడవులు అటవీ భూములోని విశాల ప్రాంతాలను కార్పోరేట్లకు బహుళజాతి సంస్థలకు ధారాదత్తం చేయడానికి ఆదివాసీలను, ఇతర అటవీ నివాసులను గెంటివేసి నిర్వాసితులను చేయడానికి మరోసారి క్రూరమైన దాడి చేసేందుకు భారత ప్రభుత్వం సన్నద్ధమతువుందని, ఇందుకోసం అటవీ సంరక్షణ నియమాలు 2022ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని, వీటిని 2023 బడ్జెట్ సమావేశంలో ఆపాదించవచ్చని అన్నారు. దేశంలోని అదాని, అంబానీ దోపిడీ దొంగల తరపున మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, కార్పోరేట్ పాద సేవకు అంకితమై దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ నిరంకుశ వైఖరిని ఎండగట్టాలని అన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఒకే తాను గుడ్డల్లా వ్యవహరిస్తూ, ఆదివాసీలకు అన్యాయం చేస్తూ వారి భూముల నుంచి గెంటివేయడం కోసం తీవ్రమైన కుట్రలకు పాల్పడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, ఉమర్, బండారి ఐలయ్య, డేవిడ్ కుమార్, సక్రు, నందగిరి వెకంటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, వై.శ్రీనివాస్‌రెడ్డి, జమలయ్య, కందగట్ల సురేందర్,నిర్మల, ఆదిలక్ష్మీలు పాల్గొన్నారు.




## పెట్రోల్, డీజిల్ జీఎస్‌టీలో చేర్చి ఆర్థిక భారాన్ని తగ్గించండి

కొత్తగూడెం, నవంబర్ 21 - (ప్రభాతవార్త):



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం తరహాలో రవాణా రంగ కార్మికులకు సమగ్ర శాసన చట్టం కోసం ఉద్యమబాట పట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని రామవరంలో గ్రామీణ ఆటో కార్మికుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్డాలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ రవాణా సంస్థలైన ఆర్టీసీ, రైల్వే సంస్థలతో పోటీ పడుతూ ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న రవాణారంగ కార్మికులను పాలకులు విస్మరిస్తున్నారని, ఇప్పటికే పెట్రోల్, డీజీల్, గ్యాస్, నిత్యావసర ధరలు, ఫైనాన్స్ కంపెనీల వాయిదాల ఆర్థిక భారం మోస్తున్న రవాణా కార్మికులపై పన్నులు, ఫీజులు, అపరాద రుసుముల పేరుతో మరింత భారం మోపుతూ కార్మికుల బ్రతుకును లాగేసుకుంటున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీలో చేర్చాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన 70 మందికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, కంచర్ల జమలయ్య, పెయ్యాల రంగారావు, వాకపల్లి హరినాథ్, బండి రమేష్, పేరబోయిన రాంబాబు, లింగయ్య, భద్రం, సీతారాములు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మున్నూరుకాపు వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే



కొత్తగూడెం మున్సిపాలిటీ, నవంబర్ 21 - (ప్రభాతవార్త): ఖమ్మంలో మున్నూరుకాపు కార్తీక వన సమారాధన కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మంలోని మామిడితోట ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వెంకటగిరి రోడ్‌లో ఏర్పాటు చేసిన వన మహోత్స వంలో మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కాపు కృష్ణ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో పాల్వంచ క్రీడాకారుల ప్రతిభ



పాల్వంచ, నవంబర్ 21 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణంలోని ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ఇటీవల జరిగిన రెండవ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించారు. వీరిని సోమవారం నాడు పాల్వంచ పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి పతకాలు మరెన్నో సాధించాలని, తద్వారా పుట్టిన ఊరికి, ఇనిస్టిట్యూట్‌కి, దేశానికి ఎంతో పేరు తేవాలని కొనియాడారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ తరపున రాజుగౌడ్‌ను సన్మానించారు. మాస్టర్ సూరిబాబు, ఆర్‌కే, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీవీకే5 గని వైండింగ్ ఇంజన్‌కు జనరేటర్ సౌకర్యం



కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని వైండింగ్ ఇంజన్‌కు జనరేటర్ సౌకర్యాన్ని కల్పించారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వైండింగ్ ఇంజన్‌కు జనరేటర్‌ను తెప్పించడం జరిగిందని, ఇక నుంచి వైండింగ్ ఇంజన్‌కు పవర్ అంతరాయం కలిగిన కేజీని ఆపకుండా నడపటం వల్ల కార్మికులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇటీవల మైన్‌కు వచ్చిన జనరేటర్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. తమ అబ్యర్థన మేరకు జనరేటర్‌ను తెప్పించిన ఏరియా జీఎం, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూనన వీరభద్రం, చిలక రాజయ్య, శ్రీనివాస్, సతీష్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన కిన్నెరసాని నీటిని ప్రతిరోజు సరఫరా చేయాలి

కొత్తగూడెం, నవంబర్ 21 - (ప్రభాతవార్త):



పట్టణ ప్రజలకు కిన్నెరసాని స్వచ్ఛమైన తాగునీటిని ప్రతీరోజు సఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యెర్రా కామేష్ మాట్లాడుతూ... నాలుగు రోజులుగా కిన్నెరసాని తాగునీరు రాకపోవడంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల నీరు బురద మయంగా వస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అపర భగీరథుడుగా, కిన్నెరసాని జల ప్రధాతగా ఆయనకు ఆయనే బిరుదులు పెట్టుకున్న ఎమ్మెల్యే వనమా కానీ ఆయన కుటుంబ సభ్యులు కానీ ఒక్కరోజు అయినా ఈ నీటిని తాగుతారా అని నిలదీశారు. గతంలో ప్రెస్‌మీట్‌లు పెట్టి మంచినీటి కోసం రూ.130 కోట్ల ప్రతిపాదనలు సీఎం కేసీఆర్‌కు అందజేశామని చెప్పిన ఎమ్మెల్యే అవి ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, గుడివాడ రాజేందర్, కటుకూరి శేషయ్య, ఆనందరావు, సిద్దంకి మల్లేష్‌లు పాల్గొన్నారు.

# గిరిజనులకు మోసం చేసేందుకు అటవీ సంరక్షణ నియమాలు



కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - (ప్రభాతవార్త): దేశంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న జీవనాధారాన్ని బలిపెట్టడానికి అటవీ సంరక్షణ నియమాల పేరుతో గిరిజనులు, గిరిజనేతరుల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శేషగిరిభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సీపీఐ లక్ష్మీదేవిపల్లి మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అటవీ హక్కుల చట్టానికి 16 ఏండ్లు నిండాయని, ఈ చట్టం దేశంలో ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం ప్రకారం తమ పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని గిరిజనులు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడరన్నారు. అడవులు, అటవీ భూముల్లోని విశాల ప్రాంతాలను కార్పోరేట్లకు, బహుళజాతి సంస్థలకు ధారాదత్తం చేయడానికి కేంద్రం సన్నద్ధమవుతుందని, ఈ నియమాలు అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, భూ సేకరణ, పునరావాస నష్టపరిహారం చట్టం లాంటివి నీరుగారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని, అంబసత్రం భూములకు ప్రభుత్వం రైతుబంధు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో చంద్రగిరి శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరెడ్డి, దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, జోగా రాంబాబు పాల్గొన్నారు.

# పురపాలకంలో 'ప్లాస్టిక్ వ్యర్ధాల' సేకరణకు శ్రీకారం

**-వేస్ట్ టూ వెల్త్ పేరుతో ప్లాస్టిక్ వ్యర్ధాల సేకరణకు ప్రత్యేక వాహనం**

**-ప్రాణాపాయ ప్లాస్టిక్ వాడకాలను నిర్మూలించేందుకు కార్యాచరణ**

**-ఇప్పటికే దుఖాణాలలో ప్లాస్టిక్ నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్‌లు, జరిమానాలు**

**-స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో బాగంగా ప్రత్యేక డ్రైవ్**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు గ్రామాల్లో, పట్టణాల్లో సత్ఫలితాలనిస్తున్నాయనే చెప్పొచ్చు. గతంలో గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పడిఉండేది. బస్తీలో ఒకటి రెండు చెత్తకుండీలు సైతం ఉండి అందులో చెత్తతో నిండి పారిశుద్ధ్యలోపం కొట్టొచ్చినట్లు కనబడేది. దానిని శుభ్రం చేసేందుకు సైతం రోజుల తరబడి పనులు సాగేవి. కానీ నేడు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా తడిపొడి చెత్త పేరుతో ఇళ్లలోనే చెత్తను వేరు చేసిన చెత్తను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బస్తీకో వాహనాన్ని ఏర్పాటు చేసి చెత్తను పారిశుద్ధ్య సిబ్బందే సేకరిస్తుండటంతో చెత్తరహితంగా పుపాలకాలు విరాజిల్లుతున్నాయి. ఫలితంగా పట్టణాలు పరిశుభ్రంగా మారాయనే చెప్పొచ్చు. ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షణ్ -23లో బాగంగా చెత్త సేకరిస్తున్న విధంగానే ఇళ్లలోని



ప్లాస్టిక్ వ్యర్ధాలను ఎక్కడ పడితే అక్కడ పడేయం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఉద్ధ్యేశ్యం వాటి వల్ల భూమి సైత కలుషితంగా మారుతుందనే ఆలోచనతో ఇల్లెందు పురపాలకంలో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి



ప్లాస్టిక్ వ్యర్ధాలను నేరుగా ఇళ్లకు వెళ్లి పురపాలక సిబ్బందే సేకరించే విధంగా ఓ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. వేస్ట్ టూ వెల్త్ అనే వినూత్న కార్యక్రమంలో ఈ ప్రత్యేక వాహనం వార్డులలోని ప్రతి ఇంట్లోని ప్లాస్టిక్ వ్యర్ధాలను సేకరించనున్నారు. ఇప్పటి వరకు పట్టణ ప్రజలు చెత్తరహిత పురపాలకంగా ఇల్లెందును తీర్చిదిద్దే కార్యక్రమానికి అందించిన సహాయ సహకారాలను ప్లాస్టిక్ రహిత గృహాలు, పట్టణంగా తీర్చిదిద్దేందుకు సైతం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. గృహాలలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ వాటర్ బాటిల్లు, ప్లాస్టిక్ కవర్లు, వివిధ వస్తువుల కొనుగోలుకు వచ్చేప్లాస్టిక్ వ్యర్ధాలను బయట పడేయకుండా ప్రజలు పురపాలకం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్ధాల సేకరణ వాహనంలో వేయాలని తెలిపారు. దీని వల్ల ప్లాస్టిక్ ద్వారా వచ్చే అనర్ధాలను సునాయసంగా నిర్మూలించవచ్చని వారు పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలందరూ భాగస్వాములై తడి, పొడి చెత్తను పురపాలక వాహనాల్లో వేసినట్లుగానే ప్లాస్టిక్ వ్యర్ధాలను సైతం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో వేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛ ఇల్లెందుగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇల్లెందు పురపాలకం వార్డులతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపు శుభ్రం చేస్తుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేరుగా ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి ఈ పనులను పర్యవేక్షిస్తున్నందున ఇల్లెందు పట్టణం చెత్తరహిత పట్టణంగా రూపుదిద్దుకుంటుందని చెప్పొచ్చు. వేస్ట్ టూ వెల్త్ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అకాల వర్షంతో ఆందోళనలో అన్నదాతలు

**- ప్రతీ ఏటా అకాల వర్షాలతో నష్టపోతున్న అన్నదాతలు**

**- కళ్లముందే పంటలు తడిసిపోతుంటే కన్నీటి పర్యంతమవుతున్న రైతులు**

*చంద్రుగొండ, నవంబర్ 21 - ప్రభాతవార్త:*

అకాల వర్షంతో ప్రతీ సంవత్సరం అన్నదాతలు నష్టపోతునే ఉన్నారు. ఈ ఏడాది కూడా అదే విధంగా నరష్టపోయే విధంగా మండలంలో సోమవారం ఉదయం నుంచే కురుస్తున్న చిరుజల్లులకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరి కోతకు వచ్చి కోస్తున్న ఒక వైపు అయితే మరో పక్కన పత్తి పూసి చేలోనే తడిసి పోతుందన్న బాధ మరో వైపు మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రైతులు తమ వరికోస్తున్న క్రమంలో అకాల వర్షంతో తమ పంటలు కళ్లముందే తడిసిపోతుంటే వాటిని చూస్తూ కన్నీటి పర్యంతమవుతున్నారు. మండలంలో మరికొందరు ఇదే విధంగా తమ పంట పొలాల్లో తడుస్తున్న ధాన్యాన్ని చూసి మనోవేదనకు గురవుతున్నారు. మండలంలోని పత్తి, వరి వేల ఎకరాలలో సాగు చేస్తున్నారు. తీరా కోతలు మొదలైన కొనర్ని రోజులు కూడా గడవకముందే వర్షం రావడంతో కోత మిషన్ కాస్త కోత కోసేది ఆపి రోడ్లెక్కుతున్నాయి. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి అవకాశం లేక ధాన్యంపై పట్టాలు కప్పి ఉంచుతున్నారు. వరుసగా మరో మూడు రోజులు ఈ విధంగానే ముసురు పడితే



కోసిన ధాన్యం కాస్తనల్లబడి పోయి రైతులు నష్టపోతారని, అదే విధంగా పత్తి గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగానే సాగు చేశారు. గత రెండు నెలల క్రితం అధిక వర్షాలు రావడంతో ముదురుగా వేసిన పత్తి చేలలో కాయలు కాస్త మురిగిపోయి నష్టపోయారు. తీరా ఇప్పుడు రైతులకు కళ్లకు తెల్లబంగారం కనపడుతుందనుకుంటే అది తీయకుండానే వర్షం రావడంతో అదే అదును చేసుకొని దళారులు తడిసిన పత్తి అంటూ తడి తేమ అంటూ కిలోల కొద్ది కటింగ్ చేస్తూ వారు దోచుకుంటున్నారు. ప్రతీ సంవత్సరం ఇదే విధంగా అకాల వర్షాలు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన పంటలన్నింటికీ మద్దతు ధర కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు.

**– వరి సగం కోసిన తర్వాత వర్షం వచ్చింది : రైతు వెంకటేశ్వర్లు**



ఆరుగాలం కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండి చేతికొస్తుందన్న ఆశతో ఉన్న అన్నదాతలకు ఈ వర్షం తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక్కో ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేలకు మధ్యలో పెట్టుబడులు పెట్టి వరి సాగు చేస్తే తీరా చేతికి వస్తున్న సమయంలో వర్షం వచ్చి ధాన్యమంతా తడిసిపోయిందని కన్నీటి పర్యాంతమవుతున్నారు. కళ్లముందే పంట తడిసిపోతున్న ఏమీ చేయలేక నిస్సహాయస్థితిలో ఉన్నామన్నారు. ప్రతీ సంవత్సరం ఇదే విధంగా అకాల వర్షాలు రావడంతో పంటలను కాపాడుకోలేకపోతున్నాం. కోసిన ధాన్యం పోసేందుకు స్థలం లేదు. ఆఖరికి పశువులకు మేత కూడా పనికి రాకుండా వరిగడ్డి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**– ఈ వర్షం రైతును ముంచే వర్షం : రైతు బోర్ర భద్రయ్య**



సోమవారం వచ్చిన వర్షం రైతులు పండించే పంటలు నాశనం చేసే వర్షం అంటూ తెలిపారు. వరి కోస్తున్న సమయంలో ప్రతీ సంవత్సరం ఈ వర్షం వస్తుంది. ఈ వర్షం రైతులను ముంచే వర్షం అంటూ ఆయన అన్నారు. ఈ వర్షం వల్ల పత్తి,వరి తడిసిపోతుందన్నారు. వరి కోతలు మొదలై సగం కోసిన మిషన్ వెళ్లిపోయింది. ఎప్పుడొస్తదో తెలియదు. ఎప్పుడు కోస్తారో తెలియదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రామసభలలో పోడురైతులకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం ప్రభాతవార్త:*



పోడు భూములకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే గ్రామసభలు జరుగుతున్నందున సంబంధిత రైతులు వారి యొక్క సమస్యలు ఆ గ్రామసభలలో నివృత్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులు గిరిజన రైతులకు సూచించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ మండలాలు గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో



ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు పథకాలు అందే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం పోడు భూములకు సంబంధించిన దరఖాస్తులు రావడంతో ఆయన మాట్లాడుతూ.. సోమవారం నుండి ఏజెన్సీ గ్రామాలలో పోడు భూముల సమస్యలు తీర్చడానికి సంబంధించిన గ్రామసభలు జరుగుతున్నవని, మీ యొక్క సమస్యలు గ్రామసభలో తెలియపరచి సమస్యలు పరిష్కరించుకోవాలని, వాటి కోసం ఐటీడీఏకు రావాల్సిన పనిలేదని ఆయన అన్నారు. స్వయం ఉపాధి పథకాల కొరకు, ఇసుక సొసైటీల అనుమతి కొరకు, ఇతర సంక్షేమ పథకాల కోసం, గిరిజనులు అర్జీలు సమర్పించుకున్నారని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి విడతల వారీగా అందరికీ పథకాలు అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల కొరకు సంబంధించిన దరఖాస్తులు ఏమైనా ఉంటే ఖాళీలను బట్టి పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, డిటి ఆర్‌ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీవో పవర్ మునీర్ పాషా, డిఎస్‌ఓ ప్రభాకర్‌రావు, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ వివిధ విభాగాలకు సంబంధించిన పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఏరియా జీఎం

*కొత్తగూడెం, నవంబర్ 21 - ప్రభాతవార్త:*



సింగ్రోలి (నార్తర్న్ కోల్ లిమిటెడ్)లో జరిగిన కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం ఏరియా జీఎం జక్కం రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళా విభాగంలో ఏరియా ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఇర్పా సుష్మా రాణి 100 మీటర్ల పరుగుపందెంలో, లాంగ్‌జంప్‌లో, 400 రిలేలో మూడు బంగారు పతకాలను సాధించి సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా పురుషుల విభాగంలో వీకే7లో పనిచేస్తున్న పవన్‌కుమార్ షాట్‌పుట్‌లో వెండి పతకాన్ని, డిస్కస్‌త్రోలో కాంస్య పతకాన్ని సాధించారు. హాకీలో, ఫుట్‌బాల్‌లో కంపెనీస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవోలు మజ్జి మురళి, సుధాకర్, శేఖర్‌బాబు, రాజశేఖర్, జనరల్ కాప్లెన్ శ్రీనివాసరెడ్డి, సాగర్, గౌస్, అశోక్, మహేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## -ఏఎస్పీ రోహిత్‌రాజ్



చర్ల ప్రభాతవార్త: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఏఎస్పి రోహిత్‌రాజ్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మారుమూల గ్రామాలలో నివసించే ఆదివాసీ యువతలో అపారమైన ప్రతిభా పాటాలు ఉన్నాయని ఆయన అన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణించి ఉన్న ఊరుకి పేరు తేవాలని ఆకాంక్షించారు. యుక్త వయస్సులో చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో యువత ముందుకు వెళ్లాలని సూచించారు. పోలీస్ శాఖ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, నిరుపేద విద్యార్థుల ఉన్నతికి సైతం కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరింత కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సిఐ అశోక్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లోని ప్రజల మౌళిక వసతులకు ఎంతగానో కృషిచెయ్యడం జరిగిందని మునుముందు మరింత కృషి చేస్తామని తెలిపారు. గిరిజన యువతలో అపారమైన క్రీడానైపుణ్యం దాగి ఉందని వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడలు ఉవయోగవడతాయని అన్నారు. అనంతరం ఏఎస్పీ రోహిత్‌రాజ్ వాలీబాల్ క్రీడలను ప్రారంబించారు. క్రీడల్లో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజువర్మ, వెంకటప్పయ్య, సిఆర్‌పిఎఫ్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం



భద్రాచలం ప్రభాతవార్త: 2022-23 విద్యా సంవత్సరానికి గాను బాలురు, బాలికలు 2022 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణత అయిన వారు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గురుకుల కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు సంబంధిత కళాశాలకు వెళ్లి ప్రవేశం పొందవచ్చని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఖాళీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 14 గురుకుల కళాశాలలో సీట్లు కలవని భద్రాచలం, కృష్ణసాగర్, కిన్నెరసాని, కొత్తగూడెం, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, సుదిమల్ల, గుండాల, ఎస్ఓఈ ఖమ్మం, వైరా, తిరుమలాయపాలెం, మణుగూరు, అంకంపాలెం, సింగరేణిలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు, ఎస్ఎస్‌సి మెమో, టిసి, స్టడీ, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగు ఫోటోలతో ఈనెల 27లోగా సంబంధిత కాలేజీలకు వెళ్లి ప్రవేశం పొందాలని, ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతి పేద కుటుంబం తమ ఆరోగ్య రక్షణ కోసం ఆర్థిక సహాయాన్ని అందుకోవచ్చని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు అన్నారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇటీవల అనారోగ్యానికి గురైన కుటుంబానికి రూ.59,500ల చెక్కును డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు సిఫార్సుతో టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దుకూరి సంకీర్తి నాన్నమ్మకు ఇటీవల ఆపరేషన్ జరిగి ముఖ్యమంత్రి సహాయనిధి అర్జించగా వైద్య ఖర్చులకై సుమారు రూ.60వేలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ప్రధాన కార్య దర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాస్, తోట రమేష్, జుంజురి జైసింహా, మోతుకూరి శ్రీకాంత్, మద్దిరాము, శ్రీధర్, ఎస్కే ఖాదర్‌పాషా, జిలకర్ర గంగరాజు, దేగల రవి, తదితరులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న పోడుభూములపై హక్కు కల్పిస్తాం

## -డా.తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : సాగులో ఉన్న పేద గిరిజనులకు చెందిన పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు రైతులకు హామీ ఇచ్చారు. సోమవారం లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పోడు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వారికి హక్కు పత్రాలు కల్పించేందుకు, డీవో నెంబర్ 140 ద్వారా ఇప్పటికే సర్వే చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమావళి పేరుతో అటవీభూముల నుండి గిరిజనులను దూరం చేసే చట్టం చేస్తుంటే దాన్ని వ్యతిరేకిస్తూ జీవోనెం.144 తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని గుర్తుచేశారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు తీసుకువస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రం రైతులకు అండగా ఉండి ప్రతి అంగుళం సాగుబడిలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని డా.వెంకట్రావు తెలిపారు. బిజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, తోట రమేష్, మద్ది రాము, జైసింహా, శ్రీధర్, గంగారాజు, సంకీర్తి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో ఫారెస్ట్ అధికారుల జోక్యం వద్దు

## -తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్, కట్టించాలని స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు రైతుల దగ్గర నుండి బలవంతంగా పోడు భూమి లాక్కొని మొక్కలు వేసిన భూములకు కూడా సర్వే చేయాలని, నాన్ ట్రేవులకు హక్కు పత్రాలు ఇవ్వాలనే డిమాండ్లతో మార్కెట్ యార్డ్ నుండి ప్రదర్శనగా తరలి తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తహసిల్దార్ భగవాన్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వానికి, కల్టెకర్‌కి మీ సమస్యల్ని పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్‌కే.అబీద, కెవిపిఎస్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు, కనితి నాగయ్య, కారం రామారావు, పి.చంద్రరావు, కొర్స సైదమ్మ, మడకం నాగమణి, సోడే సీత, బోర్ర శిరీష, వేటకని జయ, జట్ల చంద్రశేఖర్, ఈశ్వరమ్మ, చింతల వరప్రసాద్, సున్నం శంకరమ్మ, సోయం జయమ్మ, కొర్రి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో రత్నకళ్యాణిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జీవోస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : టిఎన్జీఓస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రటరీ గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం భద్రాచలం నందు రెవెన్యూ డివిజనల్ ఆధికారిగా బాధ్యతలు స్వీకరించిన రత్న కళ్యాణికి సోమవారం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజనల్ అధికారి ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, ఆ పదవికి వారు వన్నె తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు ఎప్పుడు అందుబాటులో తమరు వెంటే ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా రత్నకళ్యాణి మాట్లాడుతూ .. భద్రాచలం ప్రజలకు అటు ఉద్యోగస్తులకు అందరికీ అందుబాటులో ఉంటానని, శక్తివంచన లేకుండా పనిచేసి భద్రాచలానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగస్తుల జిల్లా అధ్యక్షులు సాదిక్‌పాషా మాట్లాడుతూ.. భద్రాచలంలో ఉద్యోగం చేయటం ఎంతో పుణ్యంతో కూడుకొని ఉంటుందని, ఇక్కడ మొదటి ఉద్యోగంగా చేరిన వారు అనేకమైన ఉన్నత స్థానాల్లో రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్త అధికారులుగా సేవలందిస్తున్నారని, అంతేకాక ఈ జిల్లా ఉద్యోగస్తులు నియమ నిబంధనలతో పనిచేస్తారని, అధికారులకి, ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పడిగ నరసింహారావు, మఠం అనిల్‌కుమార్, గాంధీ, అపర్ణ, లింగమూర్తి, అంజిబాబు, ఆనంద్, రమేష్, నాగేశ్వరరావు, సీతారాములు, అన్వర్, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమం నిమిత్తం ఖమ్మం జిల్లా బల్లెపల్లికి చెందిన శ్రీరంగం వకులభాష్యం లక్షరూపాయలను విరాళంగా సోమవారం దేవస్థాన అధికారులకు సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన దర్శనం అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.




# ప్రతి పల్లె అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మణుగూరులో పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*

ప్రతి పల్లె, పట్టణం అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పని నాణ్యతతో ఉండాలన్నారు. వర్షాకాలంలో వచ్చే వరద నీరు డ్రైనేజీలలో నీరు నిల్వకుండా బయటకు వెళ్లే



విధంగా నిర్మాణ జరగాలన్నారు. మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కత్తి రాము, మండల, పట్టణ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎంఎంసీ లబ్ధిదారులకు వయస్సు పొడగించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*



సింగరేణి సంస్థ యాజమాన్యం ఎంఎంసీ లబ్ధిదారులకు కూడా ఒక్క సంవత్సరం వయస్సు పొడగించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి కార్మికుల పదవి విరమణ వయస్సు 61 సంవత్సరానికి పొడిగించినట్లుగా, సింగరేణి వ్యాప్తంగా ఎంఎంసీ లబ్ధిదారులకు ఒక్క సంవత్సరం వయస్సు పొడగించాలని వినతి పత్రంలో కోరారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాషా, మేదర పద్మ, గంగపూరి కౌసల్య, చల్ల పద్మ, పసుపుల కోటమ్మ, కుర్స బాయమ్మ, గౌరమ్మ, అలివేలు, జయమ్మ, గౌరీ, రాధ, భూలక్ష్మీ పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని కంపెనీ క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో హౌజ్ ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, జి.ఉదయ్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ఆదివాసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*



ఈ నెల 27న మణుగూరు మండల ఆదివాసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండలంలోని సాంబాయిగూడెం గ్రామ సమీపంలోని పేరంటాళ్ల చెరువు వద్ద నిర్వహిస్తున్నట్లు మండల ఆదివాసీ ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు తెలిపారు. సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించారు. ఆదివాసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*

సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. గుర్తింపు సంఘం కాలపరిమితి పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం అండతో టీబీజీకేఎస్ ఇంకా కొనసాగుతోంది అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం, సంస్థ రక్షణ కోసం ఎన్నికలు నిర్వహించాలని కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టు తీర్పును అనుసరించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం కాలంలో కార్మికులపై పని భారం ఎక్కువ అయిందని, కాంట్రాక్టీకరణ పెరిగిపోయిందన్నారు. పీకేఓసీ-4లో సర్ఫేస్ మైనర్‌తో బొగ్గు వెలికి తీసే ప్రక్రియను తయ యూనియన్ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవి రాంనర్సయ్య, సుభాని, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసు, సత్యనారాయణ, కృష్ణమూర్తి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



## కమ్మేసిన కారు మబ్బులు

**పూర్తి స్థాయిలో తెరుచుకోని కొనుగోలు కేంద్రాలు**

**ప్రారంభమైన కొనుగోలు కాని పరిస్థితి**

**కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు**

**ఎక్కడ అకాల వర్షాలు కురుస్తాయో అని ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

*కరకగూడెం, ప్రభాతవార్త:*

రైతులను కారు మబ్బులు భయపెడుతున్నాయి. ఆకాశమంతా కారు మబ్బులు కమ్మేయడంతో రైతులు ఆగమవుతున్నారు. కేంద్రాల్లోని వరిధాన్యం పంట పొల్లాల్లోని వరిని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మరోవైపు మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ధాన్యం కొనుగోలుకు కేంద్రాలు పూర్తి స్థాయిలో తెరుచుకున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం మొదలు కావడం లేదు. ఇప్పుడిప్పుడే రైతులు భారీగా ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు జరగక పోవడంతో అకాల వర్షాలు కురిస్తే ఎక్కడ తమ ధాన్యం తడిపోతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేసి తరలించాలంటు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు సువర్ణావకాశం

**-ఈ నెల 30వరకు గడువు**

*అశ్వాపురం, నవంబర్21, ప్రభాతవార్త.*



విద్యార్థుల హాజరు మినహాయింపుతో (కాలేజీకి వెళ్ళకుండానే) ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్య ఒకేసారి చదువుటకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అవకాశం ఇచ్చినట్లు అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులలో చేరే విద్యార్థులు ఒకే యేడాదిలో రెండు సంవత్సరాల విద్య పూర్తి చేయవచ్చని, కేవలం పరీక్షలు రాస్తే సరిపోతుందని, కళాశాలకు హాజరు కాలేనివారికి ఇది సువర్ణావకాశమని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30లోగా, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ముస్లిం మైనారిటీ గ్రామశాఖ కమిటి ఎన్నిక

*అశ్వాపురం, నవంబర్21, ప్రభాతవార్త.*

ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనలతో, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో సోమవారం బట్టీలగుంపులో ముస్లిం మైనారిటీ గ్రామశాఖ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా షేక్ గౌసియా బేగం, ఉపాధ్యక్షురాలిగా షేక్ షాహీన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షాహిదా, సంయుక్త కార్యదర్శిగా షేక్ గౌసియా బేగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అమరేందర్ మాట్లాడుతూ కేసీఆర్ ముస్లిం మైనార్టీలకు ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు ముస్లిం మహిళలు ముందుకు వచ్చారని తెలిపారు. వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల మహిళా అధ్యక్షురాలు తోకల లత, ముస్లిం మైనారిటీ మండల ఉపాధ్యక్షులు సయ్యద్ బాజీబాబా, ప్రధాన కార్యదర్శులు ఎండి జావెద్, ఎండి అబ్దుల్ అహ్మద్, పార్టీ నాయకురాళ్ళు కాటసాని రాధమ్మ, గడిపూడి పద్మ, నాగేంద్ర, గ్రామశాఖ అధ్యక్షులు కలేటి భుజంగరావు, సందీప్, శ్రీకాంత్, పాయం సత్యనారాయణ, రవి, సురేష్, రాజశేఖర్, డేవిడ్, పున్నారావు, రాంబాబు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

*అశ్వాపురం, నవంబర్21, ప్రభాతవార్త.*

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన అశ్వాపురం పెట్రోలుబంక్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. ప్రత్యక్షసాక్షుల కథనంమేరకు అశ్వాపురంకు చెందిన చిట్టూరి భాస్కరరావు తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా, వెనుకనుండి ఇసుకలారీ వేగంగా ఢీకొనడంతో అతని కాలు విరిగినట్లు, వెంటనే



అతనిని మణుగూరు 100పడకల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు.

# నేటి నుంచే నాగుల్‌మీరా ఉర్సు ఉత్సవాలు

## - పూర్తయిన ఏర్పాట్లు



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం సమీపంలోని హజరత్ నాగుల్‌మీరా మౌలచాంద్ దర్గా షరీఫ్‌లో నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 22 సాయంత్రం నెంబర్ 2 బస్తీ నుంచి సందల్, చాధర్ పురవీధుల్లో ఊరేగింపుగా సత్యనారాయణపురం దర్గాకు చేరుకుంటుంది. 23న ఉదయం 8 గంటల నుంచి నెంబర్ 2 బస్తీ హజరత్ ఖాసీం దుల్హాదర్గా షరీఫ్ నుంచి డప్పు వపాయిద్యాలు, కోలాటాలు, కొమ్ము డప్పు కళాకారులు, గుర్రపు బగ్గీలు, ఒంటెలపై జెండాలతో పురవీధుల్లో పెద్ద సంఖ్యలో జుల్సుగా భక్తులు దేవుడు యొక్క విగ్రహ్వాలను హజరత్ నాగులమీరా మౌలాచాంద్ దర్గా షరీఫ్ వరకు తీసుకెళ్తారు. అనంతరం ప్రత్యక్ష పూజలు నిర్విహించి భక్తులకు అన్నప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవ్వాలని నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు.

## జేకే-5 ఓసీని సందర్శించిన పునరుద్దరణ కమిటీ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితల గనిని నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ నాగపూర్ వారు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జేకే-5 ఉపరితలగనిలో జరుగుతున్న పునరుద్దరణ పనుల్లో భాగంగా దంపు యార్డ్, ప్లాంటేషన్ పనులు, ఎయిర్ పొల్యూషన్ రీడింగ్స్ తదితర అంశాలను వారు తనిఖీ చేశారు. తదనంతరం సమావేశం వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తనిఖీ బృందం నాగపూర్ సభ్యులు హేమంత్ బీర్వాణి, అవినాష్ అన్‌శుల్, అంకిత్ గుప్తా, వారితో పాటు ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పి.పూర్ణచందర్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, కార్పోరేట్ కార్యాలయం నుంచి డీజీఎం హరినారాయణ, అడిషనల్ మేనేజర్ వి.తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, గని ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కిషన్, సర్వే అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 24నుంచి ఇల్లెందులో సైన్స్ ఫెయిర్ : డీఈవో

ఇల్లెందు, ప్రభాతవార్త :
ఈనెల 24,25,26 తేదీలో ఇల్లెందులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ తెలిపారు. సోమవారం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమానికి పాఠశాలల నుంచి విద్యార్థులు ఏ విధంగా హాజరవ్వాలి, వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే దానిపై చర్చించారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా సైన్సు అధికారి చలపతిరాజు, వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సర్వే చేసిన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
సర్వే చేసిన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆలేటి కిరణ్ డిమాండ్ చేశారు. సీఎస్‌పి బస్తీ గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు తూతు మంత్రంగా జరుపకుండా ఇప్పటి వరకు మండలంలో సర్వే చేసిన రెవెన్యూ, ఫారెస్టు అధికారుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూనే కూలీలను చైతన్య పరుస్తూ వ్యసాయ కార్మికం సంఘం ఉద్యమిస్తుందని అన్నారు. అందులో బాగంగా ఈనెల 26, 27 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను దుమ్ము గూడెంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలను వ్యవసాయకూలీలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామదాసు, వాసం రాము, లక్ష్మి, సుధా, కళ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల వేతనాన్ని వెంటనే చెల్లించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గడిచిన మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వెంటనే మూడు నెలల వేతనాన్ని చెల్లించాలని ఇల్లెందు సబ్ డివిజన్ రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు గేటు బయట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుత నెలతో కలిపి మొత్తం నాలుగు నెలల వేతనాలు రావాల్సి ఉండగా ప్రస్తుతం తమకు గత నెల వరకు చెల్లించాల్సిన మూడు నెలల వేతనాన్ని వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ ఏఈకి వినతి పత్రం అందజేశారు. పది హేను రోజుల్లో మూడు నెలల వేతనాలను చెల్లించని పక్షంలో కార్మికులందరూ సామూహికంగా విధులు బహిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సురేశ్, రవి, శ్రావణ్, గణేశ్, అజయ్ పాల్గొన్నారు.




## ఇల్లెందులో ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి సేవాసమితి ఇల్లెందు ఏరియా వారి ద్వారా మాతా రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదిక్ వారి సౌజన్యంతో సోమవారం ఇల్లెందు జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద ప్రత్యేక నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ బీపీ, షుగర్, పక్షవాతం, చర్మ వ్యాధులు, ఎయిడ్స్, అన్నిరకాల క్యాన్సర్, దీరఘకాలిక వ్యాధులను పరీక్షించి నామమాత్రపు రుసుముతో మందులు ఇస్తున్నట్లు వెల్లడించారు. వివిధ సమస్యలతో వచ్చిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు పరీక్షించి మందులు ఇచ్చారు.

## ఇల్లెందు ఇన్‌చార్జి ఎంఈవోగా రాంసింగ్

ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మండల విద్యాశాఖాధికారిగా టేకులపల్లి ఎంఈవో టి.రాంసింగ్‌కు అధనపు బాధ్యతలు అప్పగించనున్నారు. ఇల్లెందు ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న, చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి శ్రీనివాసరావు దీర్ఘకాలిక సెలవులో వెళ్తుండటంతో టేకులపల్లి ఎంఈవోకు బాధ్యతలు అప్పగించారు. ఈనెల 23 నుంచి రాంసింగ్ ఇల్లెందు ఎంఈవోగా పూర్తి అధనపు బాధ్యతలతో వ్యవహరించనున్నారు.

## సీఐను మర్యాదపూర్వకంగా కలసిన మండల నాయకులు

టేకులపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల బదిలిపై టేకులపల్లి సీఐగా బాధ్యతలు చేపట్టి ఇంద్రసేనారెడ్డి మండల టీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అద్యక్షులు బొమ్మెర వరప్రసాద్, మండల ప్రధా కార్యదర్శి బోడ బాలునాయక్, యంపీటీసీ బాలకృష్ణ,సర్పంచ్ మాలోత్ సురేందర్‌నాయక్, మండల యూత్ ప్రసిడెంట్ బర్మావత్ శివకృష్ణ,బోడ రమేష్, జాటోత్ రేష్ ఆంతోటి రాకేష్,బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కెటాయించాలి : తుడుందెబ్బ

గుండాల, నవంబరు 21 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో ఆదివాసీ కమ్యూనిటీ భవన నిర్మానానికి ఎకరం స్థలం కెటాయించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావును తుడుందెబ్బ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో రేగాకు శాలువాకప్పి పుష్పగుచ్చం ఇచ్చిన అనంతరం మెమోరండం అందజేసారు. గుండాల మండల కేంద్రంలో ఒక ఎకరం భూమిని ఆదివాసీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికై కెటాయించే విధంగా రెవెన్యూ అధికార్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు పాల్గొన్నారు.



## శివాలయంలో లక్ష దీపోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రం దమ్మపేటలో గల అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని



వైభవోపేతంగా నిర్వహించారు. చివరి కార్తీక సోమవారం పురష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిప్రపక్తులతో భక్తజన సందోహం మధ్య నిర్వహించారు. కాగా పూజా కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, దారా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుపల్లిలో ఆరోగ్యశిబిరం

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగుపల్లి ఆరోగ్య ఉపకేంద్రంలో సోమవారం



చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ ఉచిత ఆరోగ్యశిబిరంలో పలువురికి ఆరోగ్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య సిబ్బంది ఆరోగ్య సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ రక్తపరీక్షలు చేయించుకొని శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మధుబాబు, మధు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, లింక్ వర్కర్స్ సభ్యులు ముత్తయ్య, స్వప్న, కవిత పాల్గొన్నారు.

## మండల వాసికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ వాసికి జిల్లా స్థాయి ఉత్తమ



ఉపాధ్యాయ విద్యా సేవ పురస్కార్ అవార్డు లభించింది. నాగుపల్లికి చెందిన ఎస్‌కె జానీ సత్తుపల్లి కెపిఆర్ గౌతమ్ పాఠశాలలో హిందీ టీచర్‌గా చేస్తుండగా ఖమ్మం జిల్లా స్థాయి పురస్కారంను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తరపున అందజేశారు. ఈ పురస్కారాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి టి రాజయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఖమ్మం ఎంపి నామా సమక్షంలో సన్మానించారు. ఈ పురస్కారం రావడం పట్ల మండల వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** దమ్మపేటలో సోమవారం ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ముదిరాజ్ సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుబోయిన ఏసుబాబు, గాజుబోయిన శ్రీనివాసరావు, పిట్టల శ్రీనివాసరావు, చిట్యాల కొమరయ్య, పిట్టల సత్తిబాబు పాల్గొన్నారు.

## ధాన్యం యార్డులను పరిశీలించిన ఎఓ

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** దమ్మపేట మార్కెట్‌యార్డులో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం పరిశీలించడం



జరిగింది. ఈ క్రమంలో ధాన్యం తేమశాతాన్ని చూసి వాతావరణ మార్పుల నేపధ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఓతలు నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలన్నారు. జిసిసి ద్వారా ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నాలుగు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని కావున రైతులు తమ పంటను జాగ్రత్త చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు దీప్తి, వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నా

## పలు గ్రామాల్లో పోడు గ్రామసభలు

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండలంలోని జగ్గారం, రాచూరుపల్లి, జమేదారుబంజర, పార్కెలగండి



గ్రామాల్లో సోమవారం పోడు గ్రామ సభలు జరిగాయి. ఈ గ్రామసభలో పోడుభూముల దరఖాస్తుదారులకు సంబంధించి చేసిన సర్వే వివరాలు, చేయని వాటి వివరాలను చదివి వినిపంచారు. గ్రామసభల్లో తీర్మానాలు చేసి డివిజనల్ కమిటీకి పంపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక సమారాధన

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:** అశ్వారావుపేటలోని కోనేటిబజార్‌ల గల శివాలయంలో సోమవారం కార్తీక సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద దీపారాధనలను వైభవోపేతంగా జరిపారు. అదే విధంగా కార్తీమమాస పర్వదినాలను పురష్కరించుకొని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు పలు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు.




## జిల్లా కలెక్టర్‌ను కలిసిన దినసరి వర్కర్లు

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 21 ప్రభాతవార్త :** ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో దినసరి వర్కర్లుగా విధులు



నిర్వహిస్తున్న దినసరి వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమం నేటికి 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా జిల్లా కలక్టర్ అనుదీప్ ను వర్కర్ల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలనుండి భారీ సంఖ్యలో కొత్తగూడెం కేంద్రానికి సోమవారం చేరుకున్నారు. ప్రజా దర్బార్ కావడంతో కలక్టరేట్ లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ఆలోచనతో, తమ గోడును వినిపించుకుంటారనే ఆశాభావంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేస్తున్న వర్కర్లు కలక్టరేట్ వద్దకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్బంగా వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నేరుగా కలక్టరేట్ లో అందించగా సానుకూలంగా కలక్టర్ స్పందించారని మంగీలాల్, బి. వెంకన్న ,తదితరులు తెలిపారు. రోజూ వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమం గురించి ఆరా తీస్తున్నామని కలక్టర్ స్పందించడంతో వర్కర్లు తృప్తి చెందారు. కమీషనర్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల స్థాయి, మండల స్థాయి వర్కర్లు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లందరూ ఆర్థిక అభివృద్ధి చెందాలి.

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 21 ప్రభాతవార్త :** ముదిరాజ్ ల ఆవిర్బావ మహాసభల దినోత్సవం సందర్బంగా సోమవారం స్థానిక మండల కేంద్రంలోని ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షుడు



గాజుబోయిన ఏసుబాబు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ముదిరాజ్‌ల ఐక్యతను చాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన తెలంగాణ వచ్చినట్లు అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను గుర్తించి చేపలను పంపిణీ చేస్తున్నదని, కాకపోతే వాటితో ఆర్థికాభివృద్ధి చెందడం సాధ్యపడటం లేదన్నారు. ఇతరత్రా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికాభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. రాజకీయంగా, సామాజికంగా ముదిరాజ్‌లు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో గాజుబోయిన శ్రీను, పిట్టల శ్రీను, రాంబాబు, చిట్యాల కొమరయ్య, పిట్టల సత్యనారాయణ ఉన్నారు.

## ఎమ్మెల్యేకు మిషన్ భగీరథ కార్మికుల వినతి

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పెండింగ్ వేతనాలు, అగ్రిమెంట్ ప్రకారం రావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజ్‌కుమార్, భాస్కర్, రమేష్, వినోద్, శ్రీకాంత్, పవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు నిత్యం అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే రాములునాయక్

**వైరా,నవంబర్21,ప్రభాతవార్త:** మత్స్యకారులందరికీ ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నిత్యం వారికి అందుబాటులో ఉంటానని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వైరాలోని మధిర రింగు రోడ్డు సెంటర్ నందు సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ముఖ్య అతిధిగా హాజరై జెండా ఆవిషనరించి ప్రపంచ మత్స్యకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ మత్స్యకారులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఇటీవల వారు విన్నవించిన విషయాలను పరిగణనలోకి తీసుకొని అతి త్వరలోనే సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మత్స్యకారుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని వారికి, కావాల్సిన వ్యక్తిగత లోన్, టూవీలర్స్, వలలు, భీమా తదితర వాటిని సకాలంలో అందజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బిడిఎ.రత్నం, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, వైరా పట్టణ నాయకులు ఫణితి సైదులు, వైరా పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు షేక్ సైదులు, మత్స్యశాఖ సహకార సంఘం కార్యదర్శి షేక్ రహీం, బిక్యా వెంకటేశ్వర్లు, జూలురుపాడు నాయకులు రాంబాబు, షేక్ మదార్, షేక్ అన్వర్, చిన్న మీరా, గాంధి, చంటి, హుస్సేన్, సురేష్, పెద్ద సైదులు, యాకూబ్, వత్సవాయి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## పోరాటాలే సమస్యలకు పరిష్కారం మార్గం

### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

**వైరా,నవంబర్21,ప్రభాతవార్త:** విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలు ఐక్యవేదిక పోరాటాల ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. స్థానిక కమ్మవారి కళ్యాణ మండపం నందు నాగటి నారాయణ ప్రాంగణంలో జరిగిన టిఎస్‌యుటిఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగంలో ఏ ఒక్క సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదని, ఏడు సంవత్సరాలుగా ప్రమోషన్స్, ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు మనోవేదనకు గురవుతున్నారని, తక్షణమే బదిలీలు, పదోన్నతులు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలను సక్రమంగా ఇవ్వడం లేదని, అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, జిపిఎఫ్ ఋణాలు క్లియర్ చేయడం లేదని అన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, కార్యదర్శి బండి నర్సింహారావు, రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జివి.నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు. అనంతరం టిఎస్‌యుటిఎఫ్ ఖమ్మం జిల్లా 5వ మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జివి.నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బుర్రి వెంకన్న, యూసఫ్ షమీ, కోశాధికారిగా వల్లంకొండ రాంబాబు, కార్యదర్శులుగా ఏ.సుధాకర్, షేక్ రంజాన్, ఎం.నరసయ్య, కె.గీత, జిఎస్ఆర్ రమేష్, డిఎస్.నాగేశ్వరరావు, కె.శ్రీకాంత్, పి.సురేష్, కె.నిర్మలకుమారి, వివి.రామారావు, బి.రాందాస్, షేక్ నాగూర్ వలి, ఆడిట్ కమిటీ కన్వీనర్లుగా ఎస్.సతీష్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఆర్.అరవింద్‌కుమార్, ఎం.సుధాకర్, ఏ.కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 21**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న చెవుల హిమబిందు రాష్ట్ర స్తాయి యూత్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తృతీయ స్థానం పొంది క్యాంస పతకం సాధించటంతో సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యతను పెంపొందించుకోవాలని క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక వికాసం, శారీరక దారుడ్యం లబిస్తాయన్నారు. నైపుణ్యం గల విద్యార్థులకు తమ కళాశాలగా మంచి ప్రోత్సాహం అంది స్తామని స్పష్టం చేసారు.

## ఎర్రబోడు పోడు సమస్యపై 24న గ్రామసభ

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 21**

సింగరేణి మండలం ఎర్రబోడు సమీపంలో ఆదివారం పోడు సాగు దారులకు, అటవీ అధికారులకు మధ్య జరిగిన వివాదానికి సంబంధించి పరిష్కార మార్గంలో భాగంగా ఈనెల 24న గ్రామసభ ఏర్పాటుకు ఇరువర్గాలు అంగీకరించాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి పారెస్టు రేంజ్ తాళ్లగూడెం సెక్షన్ ఊటుకూరు నార్త్ బీట్ పరిదిలోని ఎర్రబోడు సమీపంలో అటవీ అధికారులకు పోడు రైతులకు మధ్య వివాదం నెలకొంది. ప్లాంటేషన్‌నిర్వాసితులు పోడుదారులు పది మంది తమ పోడు భూమి తమకే కావాలంటూ ప్లాంటేషన్‌కు వెళ్లి శుబ్రం చేస్తుండగా పారెస్ట్ అధికారులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్తితులు నెలకొన్నాయి. పోడు దారుల నుండి కొడవళ్లు, గొడ్డళ్లను పారెస్ట్ అధికారులు తీసుకున్నారు. దీనికి సంబంధించి సోమవారం ఎంపిడివో కార్యాలయంలో పోడు సాగుదారు రైతులు, ప్రజాప్రతినిదులు, అధికారులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్యను పరిస్కరించే క్రమంలో ఈనెల 24న ఎర్రబోడు పోడుసాగుదారులపై గ్రామ సభ నిర్వహించి ఎఫ్ఎసి నిర్ణయం మేరకు పరిష్కారం చూపనున్నట్లు చెప్పారు. కాగా మాణిక్యారం, గుడితండా, వడ్డెరగుంపు, ఎర్రబోడు గ్రామాలకు చెందిన గిరిజన గిరిజనేతర పేదలు ఎప్పటినుండో ఈ ప్రాంతంలో పోడును సాగుచేస్తున్నారు. పేదలు సాగుచేస్తున్న పోడుకు హక్కులేదంటూ గతంలో పారెస్టు అదికారులు, సాగుదారులకు మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో పది మంది రైతులకు సంబందించి 30 ఎకరాల భూమిని స్వాదీనం చేసుకుని ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ వేసారు. అయితే ఆ రైతులకు ప్రతా ్యమ్నాయ ఏర్పాటు చేస్తామని అటవీ అధికారులు చెప్పారని, మూడేళ్లుదాటినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని బాధిత రైతులు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామసభలో ఎఫ్ఎసి కమిటి తీర్మానానికి అనుగుణంగా పరిష్కరించుకోవచ్చన్నారు. దీనికి సంబందించి రైతులకు న్యాయం జరగకపోతే డివిజన్ కమిటి, జిల్లాకమిటిల్లో కూడా సమీక్ష నిర్వహించి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో తాహశీల్దార్ రవికుమార్, ఎఫ్‌డిఓ ప్రకాశరావు, బీట్ ఆఫీసర్ భూక్యా సైదా, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఎంపిపి మాలోతు శకుంతల, కారేపల్లి ఎస్ఐ పి రామారావు, ముత్యాల సత్యనారాయణ, తోటకూరి రాంబాబు, గిరిజన సంఘ నాయకులు వీరభద్రం నాయక్, కొండబోయిన నాగేశ్వరరావు, నరేంద్ర ,వజ్జా రామారావు పాల్గొన్నారు.








## విధుల నిర్వహణలో ఎ.ఇ.ఓల నిర్లక్ష్యం సహించం

### -రైతులకు సూచనలివ్వాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 21**

గ్రామీణ ప్రాంతాలలో రైతులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చే క్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది , ఎఇవోలు తమ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సింరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి రైతు వేదికలో నిర్మాణం పూర్తి చేస్తే రైతులకు నేడు సూచనలు అందివ్వడంలో వ్యవసాయ సిబ్బంది విఫలమౌతున్నారన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేసిన రైతాంగం వ్యవ సాయ సాగుపద్ధతుల్లో సరైన సూచనలు పాటించకపోవడంతో నష్టాలకు గురౌతున్నారన్నారు. మండలంలో పనిచేస్తున్న పలువురు ఎఇవోలు మొక్కుబడిగా పనులు నిర్వహస్తునా ్నరని ఆరోపించారు. మండల వ్యవసాయాధికారి పర్యవేక్షణ కొరవడిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ సిబ్బంది రైతుల ప్రయోజనాన్ని ఆశించి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తగు సూచనలు,సలహాలు ఇవ్వాలని కోరారు.



## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేత

**వైరా,నవంబర్21,ప్రభాతవార్త:** వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం శ్రీవాసవి కళ్యాణ మండపంలో మిట్టపల్లి శివనాగభూషణం, సత్యవాణిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా, మిట్టపల్లి వెంకటరమణ, మధులత కుమారుడు జనార్ధన్ గుప్తా పుట్టినరోజున నిరుపేద మహిళలు కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ప్రతి లయన్స్ మెంబర్ సేవా కార్యక్రమాలు విధిగా పాల్గొనాలని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ముంద ంజలో ఉంచాలని అన్నారు. అనంతరం జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు మాట్లాడుతూ వైరా పట్టణంలో త్వరలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులు శుభాంక్షలు తెలియజేసి ఘనంగా దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగ డపాటి ప్రభాకర్, జిఎస్‌టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, మైక్రో క్యాబి నెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వై.బుచ్చిరామారావు, నంబూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు, చక్రవర్తి, మిట్టపల్లి కావ్య, అనుమోలు ప్రభాకర్, అనుమోలు భాస్కర్‌రావు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**వైరా, నవంబర్21,ప్రభాతవార్త:** ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎంపిఆర్‌డి ఖమ్మం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ అన్నారు. స్థానిక విశ్రాంతి భవనం నందు కనకాంబరం అధ్యక్షతన జరిగిన ఎంపిఆర్‌డి వైరా మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం దివ్యాంగులను మూడు నెలల కాలంలో రావాల్సిన వంటి పింఛన్‌లు కేవలం ఒక నెల మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఎంపిఆర్‌డి జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి దివ్యాంగులు బ్యాక్‌లాగ్ పోస్టులు మంజూరు చేయాలని, దివ్యాంగుల చదువుతో సంబంధం లేకఉండా 50% దివ్యాంగులను కలిగిన మోటార్ సైకిల్ వాహనాలను ఇవ్వాలని, ప్రతి నెల పింఛన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కనకాంబరం, అధ్యక్షులు భక్తుల అంజలి, సహకార దర్శి సంఖ్య, ఆదినారాయణ పాల్గొన్నారు. అనంతరం 9మందితో కమిటీ వేయడం జరిగిందని గౌరవాధ్యక్షులు వేముల సాంబశివరావు తెలిపారు.

# నూతన్‌కల్ పాఠశాలను సందర్శించిన కేంద్ర బృందం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 21*

మధ్యాహ్న భోజన, పోషణ అభియాన్ నిర్వహణపై కేంద్ర పరిశీలక బృందం సోమవారం మండల పరిదిలోని నూతన్‌కల్ పాఠశాలను సందర్శించారు. పిల్లలకు వడ్డించిన భోజనం నాణ్యతగా ఉందా, వంట పాత్రలు, పరిసరాలు శుభ్రంగా ఉనా న్నయా, ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం మధ్యాహ్నం అమలు చేస్తున్నారా, మధ్యాహ్న భోజన నిర్వహణపై తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు, మెరుగైన సూచనలు, సలహాలు, పాఠశాల హెచ్ఎం ఎం.డి.ఎం. నాణ్యతా



ప్రమాణాలు పాటిస్తున్నారా, మెనూ ఎలా ఉంది. ఏమైనా మార్పులు చేయాలని అనుకుంటున్నారా తదితర అంశాలపై క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించిన తరువాత స్వయంగా తిని బాగుందని కితాబు నిచ్చారు. దాతలు సహకారంతో మధ్యాహ్న బోజనానికి అందుతున్న సౌకర్యాల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కేం ద్ర పరిశీలక బృందం సభ్యులతో పాటు ఎంఇఓ దామోదర ప్రసాద్, జిల్లా సిఎంఓ రాజశేఖర్, హెచ్ఎం వెంకటే శ్వరరావు, ఉపాధా ్యయులు, ఎస్ఎంసి చైర్మన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. దీనితోపాటు నారాయణపురం, కల్లూరు, చెన్నూరు పాఠశాలలను కూడా కేం ద్ర బృందం పరిశీలించింది.

## బేతుపల్లి శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*సత్తుపల్లి, నవంబర్ 21 , ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలం, బేతుపల్లి శివాలయంలో కార్తీక మాసం చివరి వారమైన సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలో కార్తీక మాసం నెల రోజుల సందర్భంగా కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బేతుపల్లి, తాళ్లమడ, గంగారం, తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎ త్తున హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, సర్పంచ్ పాకాలపాటి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జిల్లాలోనే సత్తుపల్లి నియోజకవర్గం ప్రథమ స్ధానం

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర**

*పెనుబల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వియం. బంజర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం రైతులకు అనుకూలంగా వ్యవహరించకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పట్ల ఉన్న అభిమానంతో గత సంవత్సరం డాల్వా వరి పంటను కొనడం జరిగిందని, ఎఫ్‌సిఐ గోడౌన్‌లకు అనుమతులు లభించకపోయినా కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టి రైతుల పట్ల వివక్షత చూపతుందని, వీటన్నింటిని అధిగమించి రైతు శ్రేయస్సు కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గం ధాన్యం సేకరించడంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి విద్యాచందన, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఏఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కారాయిగూడెం సొసైటి చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్‌బాబు, సర్పంచ్ పంతులి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, కనగాల సురేష్, తడికమ్మ తాతారావు, నాగదాసు, ఆవిటి మారేశ్వరరావు, తాళ్ళూరి శేఖర్‌రావు, వంగా నిరంజన్, కోమటి ప్రసాద్, భూక్య ప్రసాద్, తావూ నాయక్, ఛత్రియా, కోటా ప్రసాద్, యలమర్తి శ్రీనివాసరావుతో పాటు ఐకెపి సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## బేతుపల్లి శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*సత్తుపల్లి, నవంబర్ 21 , ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలం, బేతుపల్లి శివాలయంలో కార్తీక మాసం చివరి వారమైన సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలో కార్తీక మాసం నెల రోజుల సందర్భంగా కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బేతుపల్లి, తాళ్లమడ, గంగారం, తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎ త్తున హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట ముని ్సపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతిశంకర్‌రావు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, సర్పంచ్ పాకాలపాటి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి : ఎమ్మెల్యే

*సత్తపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సధ్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. వేంసూరు మండలం, మర్లపాడు గ్రామంలో సోమవారం సొసైటీ (పీఏసీఎస్) ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రైతులు పండిస్తున్న ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రంగంలోకిదిగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చిన తరువాత మధ్య దళారుల భారీన పడకుండా ఉండేందుకు నేరుగా ప్రభుత్వమే ఏ గ్రేడ్ క్వింటా రూ. 2060, బి. గ్రేడ్ రూ. రూ. 2040 చొప్పున మద్దతు



ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ కేంద్రాలను రైతులు సధ్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వ రరావు,మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,ఎంపీపీ పగుట్ల వెంకటే శ్వరరావు, వేంసూరు తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎండీవో వీరేశం, సొసైటీ అధ్యక్షులు గండ్ర సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణ, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## గూడూరులో టి.బి వ్యాధి కళ్లె నమూనాల సేకరణ

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 21*



తల్లాడ మండల పిహెచ్‌సిలో డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు గూడూరు గ్రామంలో టిబి వ్యాధి కళ్లె నమూనాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ టిబి వ్యాది నియంత్రణ అందరి బాధ్యత అని, టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాల నుండి కల్లెతో కూడిన దగ్గు రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కళ్లెలో రక్తం పడటం, సాయంత్రం సమయంలో చెమటలు పట్టడం, జ్వరం రావడం, నీరసంగా ఉండటం వంటి లక్షణాలు కనిపించినట్లయతే సమీపంలోని పిహెచ్‌సిలో టిబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. సూపర్వైజర్ సురేష్ మాట్లాడుతూ టిబి వ్యాధికి సంబందించిన మందులు, పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. టిబి వ్యాధి నిర్ధారణ అయినట్లయితే బలమైన ఆహారం తీసుకోవడం కోసం వారికి వారి బ్యాంకు అకౌంట్లో నిశ్చ్ఛయ పోషణ ద్వారా నెలకు రూ. 500 ప్రభుత్వం జమచేస్తుందన్నారు టిబి వ్యాధి గురించి ఎవరూ అపోహలు పెట్టుకోకూడదని, టిబి వ్యాధి అనేది పూర్తిగా నయమైపోయే జబ్బు అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ టిబి ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ,ఆశ కార్యకర్త ప్రమీల పాల్గొన్నారు.

## గోపాలపేటలో లబ్దిదారుల ఎంపికపై గ్రామసభ

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 21*

మండల పరిధిలోని గోపాలపేటలో పోడు భూముదారుల ఎంపికపై గ్రామసభ అటవీశాఖ రేంజ ఆఫీసర్ అరవింద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సిఎం ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా పోడు భూముదారుల భూములను రెవిన్యూ అధికారులచే సర్వేచేయించి గ్రామ సభలు పెట్టి లబ్దిదారులను గుర్తి ంచి పక్కా పట్టాలు మంజూరు చేయించుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆర్ఓ అరవింద్, ఎంపిడివో రవీంద్రారెడ్డి, ఎంపివో శ్రీదేవి, సర్పంచ్ నల్లమోతు మోహనరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, సెక్రటరీ టి పవన్, రెవిన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పోడు భూమి లబ్దిదారులు పాల్గొన్నారు



# రైతు నేస్తం పురస్కార గ్రహీత రమేష్‌ను సత్కరించిన విద్యుత్ ఉద్యోగులు

*కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):*



ప్రముఖ సామాజికవేత్త, వార్త సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్‌ను కామేపల్లి విద్యుత్ ఉద్యోగులు సోమవారం శాలువా కప్పి సత్కరించి సేవలను కొనియాడారు. రమేష్‌కు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కారాన్ని రైతునేస్తం ఫౌండేషన్, ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్తంగా 18వ, రైతు నేస్తం వార్షికోత్సవ వేడుకల్లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రధానం చేయడంతో శాలువా కప్పి సత్కరించారు. రమేష్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, అన్నదాతల చైతన్య కార్యక్రమాలు, జర్నలిజంలో రాణింపును కామేపల్లి లైన్ ఇన్స్‌పెక్టర్ కేలోత్ శంకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, జూనియర్ లైన్‌మెన్ బండారి నాగేశ్వరరావు తదితరులు ప్రశంసించారు. అవార్డును ప్రధానం చేసినందుకు ముప్పవరపు ఫౌండేషన్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఎడ్లపల్లి వెంకటేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చిరునోముల వారి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):*



కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41 రోజుల నిత్యాన్న దానంలో భాగంగా 18వ, రోజు పడి పూజ, అన్నదాన కార్యక్రమంను సోమవారం నిర్వయించారు. చిరునోముల నర్సింహా రావు వారి కుటుంబ సభ్యులు పడిపూజ కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తంగెళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వ ర్లుస్వామి, భాగం రామారావుస్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, కన్నమాల రాంబాబు, గుగ్గిళ్ళ రవిస్వామి, నవీన్ స్వామి, తాతా నరేష్ స్వామి, గ్రామ పెద్దలు చిరునోముల నాగేశ్వరరావు, రాయల లక్ష్మయ్య, పేరసాని సందీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరునోముల నర్సింహారావు దంపతులను అయ్యప్ప భక్త మండలి కమిటి ఆధ్వర్యంలో సన్మానించారు.

## ఐకేసి సెంటర్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

### డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం

*ముదిగొండ, నవంబర్ 21, ప్రభాతవార్త :*

మండలంలోని పండ్రేగిపల్లి గ్రామంలో సహకార సంఘం సొసైటీ ఆద్వర్యంలో గోకినపల్లి ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ... రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌కు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ ఏ గ్రేడ్ రకానికి రూ. 2060లు బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2040లు నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గా వెంకట్ ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎల్లగొండ స్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్, పసుపులేటి వెంకట్, మందారపు ఎర్ర వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోట ధర్మ, ఏఎంసీ మాజీ డైరెక్టర్‌లు అంకెల బ్రహ్మారెడ్డి, బంక మల్లయ్య, ఎంపీటీసీలు నాన్న బాల మాధవి, కిరణ్, రాంబాబు, రైతు కన్వీనర్లు చావా శరత్, కొమ్ము రమేషన, మాలోజి గోవిందు, తలారి బిక్షం, మండల సోషల్ మీడియా కన్వీనర్ దార రాము, సర్పంచులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి రామాలయంలో హనుమాన్ చాలీషా పారాయణం

*కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం జాస్తిపల్లి రామాలయంలో హనుమాన్ చాలీషా పారాయణంను మంగళవారం ఉదయం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు గురుస్వాములు రాయల నరేష్, రాయల వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. 41పర్యాయములు పారాయణం నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారాయణం, అభిషేకాలు, పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అందుకు సంబందించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వారు తెలిపారు.

## ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

*తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రభాతవార్త :*



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కైలాసపు వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్బవించి నేటికి 8సంవత్సరాలు అవుతుంది. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్సీ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అద్యక్షులు డా॥ బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షతో పెద్దమ్మతల్లికి ప్రీతీకరమైన పసుపు, కుంకుమ రంగులను కలగలుపుతూ ముదిరాజ్ జెండా ఆవిర్బవించింది. ఈ జెండా ముదిరాజుల అభ్యున్నతికి అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. ఈ సంఘం ఏర్పాటైన నాటి నుండి ముదిరాజుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ముదిరాజుల అభివృద్ధికి పాటు పడుతూ ఉన్నది. ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తూ ఎన్నో విజయాలు సాధించింది. కానీ ముదిరాజుల బీసీ డీ జాబితాలో ఉండటం వలన మాకు రావాల్సిన ఉద్యోగాలు చాలా కోల్పోయాం. కాబట్టి ముదిరాజుల చిరకాల వాంచాయన బీసీ-డీ నుండి బీసీ-ఏ జాబితాలోకి మార్చుతూ తెలంగాణ బీసీ కమిషన్ నివేదికను అందించాలి. అలాగే రాష్ట్ర జనాబాలో 14శాతం ఉన్న ముదిరాజులకు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నాం. ఈటెల రాజేందర్‌ని మంత్రి వర్గం నుంచి తొలగించిన తర్వాత అప్పటి వరకు రాజ్యసభ సభ్యులుగా ఉన్న డా॥ బండ ప్రకాష్ ముదిరాజ్‌ని రాజీనామా చేయించి ఎమ్మెల్సీని చేశారు. కానీ మంత్రివర్గంలో స్దానం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కామేపల్లి శివాలయంలో వైభవంగా అభిషేకాలు, పూజలు

*కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):*



శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా కామేపల్లి శివాలయంలో సోమవారం భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు. బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండే భక్తులు చేరుకొని దీపాలు వెలిగించి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతులను దర్శించుకున్నారు. శివాలయం పరిసర గ్రామ భక్తులు వందలాది మంది చేరుకోవడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. ఓం నమశివాయ నినాదంతో మారు మోగింది. ఆలయ అర్చకులు సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పంచామృత అభిషేకాలు అత్యంత వైషభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు, అయ్యప్ప భక్తులు ఆరుద్ర బ్రహ్మం, అజ్మీరా మహేందర్, పొరుండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా డిఎస్ నాగేశ్వరరావు ఎన్నిక పట్ల హర్షం

*కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త :*



యుటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా డిఎస్ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కామేపల్లి మండల కమిటీ, ఉపాధ్యాయులు, సీఆర్టీలు సోమవారం హర్షంవ్యక్తం చేశారు. వైరా డివిజన్ కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో 3వ, సారి జిల్లా కార్యదర్శిగా డిఎస్ నాగేశ్వరరావు ఎన్నికైన్నట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నర్సింహారావు, వి.శ్రీనివాసరావు, సోమయాచారి, నెహ్రూ, వెంకటేశ్వర్లు, కృష్ణ, తులసీదాస్, కిషన్ తెలిపారు. కాగా ఈ సందర్భంగా డిఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సీఆర్టీల, ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

### -చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):*

ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెన్నారం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వందనపు నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం చెన్నారం గ్రామంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణ నందు ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా సంఘం చైర్మన్ వందనపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను వినియోగించుకుని రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నారం పిఏసిఎస్ వైస్‌చైర్మన్ చెరుకూరి నగేష్, సొసైటీ సిఇవో ఎస్‌వి సత్యనారాయణమూర్తి, ఏఇవో ఉదయ్‌కిరణ్, సొసైటీ డైరక్టర్‌లు పుసులూరి భాస్కరరావు, మంకెన వెంకటేశ్వరరావు, రైతులు చింతనిప్పు సైదులు, చాగంటి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండాలి

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

## మణుగూరు ప్రభుత్వ ఐటీఐను సందర్శించిన రేగా





మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21: విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఇష్టపడి ఒక లక్ష్యంతో చదువుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఐటీఐని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని రాణించాలన్నారు. ఐటీఐ గ్రౌండ్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని, క్రీడలకు అవసరమైన సామాగ్రిని అందజేస్తానని అన్నారు. తొలుత ఐటీఐ ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్ ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలికి పూల గుచ్ఛం అందజేశారు. విద్యార్థులకు ఆర్వోఆర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలని, ప్రహరి గోడ నిర్మించాలని, అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కోరారు. అన్నింటిని పరిశీలించి పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచి జంపేశ్వరీ, ఎంపీటీసీ కోటేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కలగూర శంకర్, కత్తి రాము, కుంట లక్ష్మణ్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయ సహాయకులు

# లక్ష్మణ్ మరణం బాధాకరం

## -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త: ఐటిడిఏ కార్యాలయంలో దాదాపు 30 సంవత్సరాలుగా కార్యాలయం సహాయకులుగా విధులు నిర్వహించిన ఊయిక లక్ష్మణ్ అనారోగ్య సమస్యలతో బాధపడి మరణించడం చాలా బాధాకరమని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం భద్రాచలంలోని శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతూ లక్ష్మణ్ మరణ వార్త తెలియగానే ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు ఆసుపత్రికి ఐటిడీఏ పరిపాలన అధికారి, సిబ్బందితో వెళ్లి ఆయన భౌతికయాన్ని సందర్శించి ఆయన దహన సంస్కారాలను సంబంధించి ఖర్చులను వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారు. తనకు రావాలసిన అన్ని రకాల బెనిఫిట్లను అందజేస్తామని, అలాగే వారి కుటుంబాన్ని పోషించడానికి అర్హతను భట్టి ఐటిడిఏ కార్యాలయంలో ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆయన అన్నారు. ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, కార్యాలయంలోని డ్రైవర్లు, కార్యాలయ సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలి

## -పాఠశాలల్లో నెలకొన్న ప్రతి మరమ్మత్తు పనులను పూర్తిచేయాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలలో ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలని ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాల, గురుకులాలకు సంబంధించిన అన్ని పనులు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాల ఉండే విధంగా చూడాలని, చలికాలం నడుస్తున్నందున ప్రతి పాఠశాలల్లో విషపూరితమైన క్రిమికీటకాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి చిన్న చిన్న మరమత్తులు ఉన్న వెంటనే చేయించాలని ఆదిశగా డిఇలు, ఏఈలు వారి పరిధిలో ఉన్న పాఠశాలను ప్రతిరోజు పర్యవేక్షించి ఉపాధ్యాయులు సూచించిన విధంగా ఎక్కడ మరమ్మతులు ఉన్నా వెంటనే రిపేర్లు చేయించాలని ఆయన అన్నారు. అంతకుముందు గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ శంకర్ వారి కార్యాలయంలో డీఈలు, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏజెన్సీ ఏరియాలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సంబంధించిన ప్రతి పనులు గిరిజనులకు గానీ, పాఠశాలలో చదువుతున్న పిల్లలకు గాని, ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో జరిగే విధంగా చూడాలని, పనుల విషయంలో మాత్రం జాప్యం జరగకూడదని అందుకు సంబంధిత ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత డీఈలకు, ఏఈలకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన పనుల విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని, అందరం మన పనులు సక్రమంగా నిర్వహించి ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న గిరిజనులకు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అలాగే ఆ గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శంకర్రావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ రాములు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# తుమ్మలకు ప్రభుత్వ విప్ రేగా తేనీటి విందు



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదారాబాద్ నుండి వరంగల్ మీదుగా సత్తుపల్లి వెళ్తూ మార్గమధ్యలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు విచ్చేయడంతో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్వాగతం పలికి తేనీటి విందు ఏర్పాటు చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం శ్రమించాలన్నారు. అన్ని నియోజకవర్గాలు గెలుపే లక్ష్యంగా జిల్లా అధ్యక్షులుతోపాటు అందరం కృషి చేయాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని నియోజక వర్గాలను గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, బూర్గంపాడు జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, కామిరెడ్డి శ్రీలత, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీ శంకర్, వట్టం రాంబాబు, రమణారెడ్డి, శ్రీనివాసరావు, రాంకొండారెడ్డి, సోమయ్య, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

